నల్లగొండ వార్త


నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 12, అక్టోబర్ 2025 16 పేజీలు





ధాన్యం దిగుబడిలో తెలంగాణ రాష్ట్రం



# అరుదైన రికార్డు




**రాష్ట్ర పౌరసరఫరాల శాఖ, నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి**

**ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ప్రత్యేక సమీక్ష సమావేశం**

భువనగిరి ,అక్టోబర్ 11 ప్రభాతవార్త :

ధాన్యం దిగుబడిలో తెలంగాణా రాష్ట్రం అరుదైన రికార్డు నమోదు చేసుకుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖమంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి, మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ల సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన రైతాంగ అనుకూల విధానాలతోటే ఇది సాధ్యపడిందని ఆయన స్పష్టం చేశారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే ధాన్యం దిగుబడి లో అత్యధికంగా 148.3 లక్షల మెట్రిక్




16వ పేజిలో..


టన్నుల ధాన్యం ఉత్పత్తి సాధించిన రాష్ట్రంగా తెలంగాణా నిలబడిందని, తాము అధికారంలోకి వచ్చాక సాగు అయిన మూడు పంటలలో ఒక పంట మరో పంటతో





2వ పేజిలో..


# తొలగని ఉత్కంఠ

ఎన్నికల ప్రక్రియను నిలిపివేయలేదన్న హైకోర్టు

త్రిబుల్ టెస్ట్ విధానం అమలు చేయాల్సిందేనన్న కోర్టు

50 శాతం రిజర్వేషన్ దాటకుండా ఎన్నికలు నిర్వహించుకోవచ్చు

ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోలేదని స్పష్టం

భువనగిరి, ప్రభాతవార్త :




2 లో..


## శ్రీయాదగిరి లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రంలో చీఫ్ జస్టిస్

# ప్రత్యేక పూజలు

**వర్చువల్‌గా మంచిర్యాల జిల్లా కోర్టు భవన సముదాయానికి శంకుస్థాపన**

**పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికిన అర్చకులు, అధికారులు**



భువనగిరి, అక్టోబర్ 11 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ ఆపరేష్ కుమార్ సింగ్ యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామివారిని శనివారం ఉదయం భక్తిపూర్వకంగా దర్శించుకున్నారు. ఉదయం 10:25 గంటలకు కొండపైకి చేరుకున్న సిజే అతిథి గృహంలో సాంప్రదాయ దుస్తులు ధరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం 10:45 గంటలకు తూర్పు రాజగోపురం గుండా ఆలయంలోకి ప్రవేశించారు. క్షేత్రపాలక ఆంజనేయ స్వామి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు

# అనుకున్నదొకటి.. అయ్యిందొకటి!




ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

రిజర్వేషన్ల సాధనకు ఏళ్ళ తరబడి బీసీ సంఘాలు, వివిధ పార్టీల బీసీలు ఐక్య ఉద్యమాలు చేపట్టారు. గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు వివిధ దశలలో ఉద్యమాలు చేపట్టి ఎట్టకేలకు స్థానిక సంస్థలు ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేసేలా విజయం సాధిం చారు. రాష్ట్ర శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టి గవర్నర్ ఆమోదానికి పంపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ కూడా ప్రకటించి మొదటి దశ నామినేషన్ల స్వీకరణ ప్రారంభించింది. బీసీలకు 42 శాతం


2 లో..



**రిజర్వేషన్ల సాధన కోసం పోరుకు సిద్ధమవుతున్న బీసీలు**

**ఈనెల 13న జాతీయ రహదారుల దిగ్బంధనం**

**ఈనెల 14న రాష్ట్ర బంద్ కు పిలుపు**

**అధికార పక్షాన్ని ఇరుకున పెట్టేలా ప్రతిపక్ష పార్టీల వ్యూహాలు**

**గందరగోళంలో పార్టీ శ్రేణులు**

# శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రంలో చీఫ్ జస్టిస్ ప్రత్యేక పూజలు

(మొదటి పేజీ తరువాయి..)

నామతిలకం, చందనం బొట్టు పెట్టి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ధ్వజస్తంభ దర్శనం అనంతరం సిజే గారు ప్రధాన గర్భాలయంలోకి ప్రవేశించి స్వయంభు నరసింహ స్వామివారి సన్నిధిలో పది నిమిషాల పాటు ప్రత్యేక పూజలు చేశారు.అష్టోత్తర సువర్ణ పుష్పార్చన పూజలను అర్చక స్వాములు మంగల్వెల్లి సొందీపని, అరుణ్‌కుమార్ చార్యులు నిర్వహించారు. అనంతరం నామతిలకం, చందనం బొట్టు పెట్టి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ధ్వజస్తంభ దర్శనం అనంతరం సిజే గారు ప్రధాన గర్భాలయంలోకి ప్రవేశించి స్వయంభు నరసింహ స్వామివారి సన్నిధిలో పది నిమిషాల పాటు ప్రత్యేక పూజలు చేశారు.అష్టోత్తర సువర్ణ పుష్పార్చన పూజలను అర్చక స్వాములు మంగల్వెల్లి సొందీపని, అరుణ్‌కుమార్ చార్యులు నిర్వహించారు. అనంతరం అండాళ్ అమ్మవారి దర్శనం చేసుకున్న సిజే కు ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు, బట్టర్ సురేంద్ర చార్యులు ,ఇతర అర్చక బృందం వేద,దివ్య ప్రబంధ ఆశీర్వచనములు చేసి అభిషేక లడ్డు ,ప్రసాదం ను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రవి



నాయక్, చీఫ్ జస్టిస్ కు స్వామివారి చిత్రపటాన్ని బహుమతిగా అందజేశారు. పశ్చిమ రాజగోపురం గుండా ఉదయం 11:10 గంటలకు ఆలయం నుంచి బయలుదేరి, ప్రత్యేక బ్యాటరీ వాహనంలో తిరిగి అతిథి గృహానికి చేరుకున్నారు.అనంతరం సిజే వర్చువల్ మోడ్ ద్వారా మంచిర్యాల జిల్లా నరసాపురం నూతన జిల్లా కోర్టు భవన సముదాయం



శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయ మూర్తులు కే శరత్ ,కే లక్ష్మణ్, కె.సృజన ,వాకిటి రామకృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.జయరాజు, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, పలువురు న్యాయాధికారులు పాల్గొన్నారు. ఆలయ అధికారులు, పోలీసు శాఖ అధికారులు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశారు.

# అనుకున్నదొకటి... అయ్యిందొకటి!

(మొదటి పేజీ తరువాయి..)

రిజర్వేషన్లకు సంబంధించి ప్రభుత్వం జారీచేసిన జీవో నెంబర్ 9 పై హైకోర్టును ఆశ్రయించడంతో కోర్టు స్టే ఇవ్వడంతో ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయింది. ఎంతో పోరాటం చేసి సాధించుకున్న రిజర్వేషన్లు అమలు జరగకుండా బ్రేక్ పడటంతో బీసీలు, బీసీ సంఘాల నేతలు పోరాటానికి సిద్ధమవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల ముందు బీసీలకు ఇచ్చిన హామీని తద్వారా కామారెడ్డి డిక్లరేషన్ అమలుకు చర్యలు తీసుకుంటున్నప్పటికీ కోర్టు స్టే ఇవ్వడంతో అనుకున్నదొకటి అయిందొకటి అన్నట్లుగా జరిగింది. ఈ నేపధ్యంలో ఎలాగైనా సరే న్యాయ పోరాటం చేసి 42 శాతం రిజర్వేషన్లు సాధించుకొని ఎన్నికలకు వెళ్లాలని బీసీ సంఘాలు పట్టుబడుతున్నాయి. ప్రభుత్వం కూడా 42!! రిజర్వేషన్లను అమలు చేస్తూనే ఎన్నికలకు వెళ్లే నిర్ణయంతో ఉంది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యాయ నిపుణులతో, రాష్ట్ర మంత్రులతో చర్చలు చేస్తున్నారు. అవసరమైతే సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలుపై చర్చిస్తున్నారు. రిజర్వేషన్లు ఖరారై నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత వివిధ రాజకీయ పక్షాల నాయకులంతా ఎన్నికలకు సిద్ధమైన తరుణంలో స్టే రావడంతో పార్టీ శ్రేణులు అంతా గందరగోళంలో పడ్డారు. ముఖ్యంగా అధికార పార్టీ ఇరుకున పడింది. ఈ సమస్యను సాకుగా తీసుకొని ప్రతిపక్ష పార్టీలు అధికార పక్షాన్ని ఇరుకున పెట్టే వ్యూహాలు రూపొందిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీలు అధికార పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. 42 శాతం రిజర్వేషన్ల విషయంలో అధికార పార్టీదే తప్పు అన్నట్లుగా విమర్శనాస్త్రాలు సంధిస్తూ రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారు. అధికార పార్టీ మాత్రం సమస్యను అధిగమించేలా బీసీలకు ఇచ్చిన హామీని అమలు చేసేలా చర్చలు సంప్రదింపులు జరుపుతుంది. కాలమే సమస్యకు పరిష్కారం చూపనుంది. ఇది ఇలా ఉండగా రాష్ట్రంలోని రెండు కోట్ల మంది బీసీలు తమ ఆత్మ గౌరవము, రాజకీయ రిజర్వేషన్ల లో వాటా కోసం ఐక్య పోరాటాలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. 42 శాతం రిజర్వేషన్ల సాధనకు ఈనెల 14న తలపెట్టిన బీసీల రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలని కోరారు. బీసీల ఉద్యమానికి ఒక స్వరూపం తెచ్చే సమయం ఆసన్నమైందన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి బీసీల రాజ్యాధికారానికి ఆధిపత్య కులాలు, పాలకవర్గాలు అడ్డుపడటం అన్యాయమని బీసీ సంఘాల నాయకులంటు న్నారు. రిజర్వేషన్లు అమలు చేసే బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలదని అన్నారు. రిజర్వేషన్లు అమలు అయ్యేందుకు సుప్రీంకోర్టు రివ్యూ కోరాలని ప్రభుత్వాన్ని బీసీ సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. బీసీల ఉద్యమంలో భాగంగా ఈనెల 13న జాతీయ రహదారుల దిగ్బంధనం చేయాలని నిర్ణయించినట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. రిజర్వేషన్ల సాధనకు చేయాల్సిన పోరాట కార్యాచరణను ఉధృతం చేయాలని ఆయన అన్నారు. కాగా 42!! రిజర్వేషన్లపై దేశవ్యాప్త ఉద్యమం చేపట్టాలని రిజర్వేషన్లు కల్పించే చట్టాన్ని భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని బీసీ విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. 9వ షెడ్యూల్లో చేర్చడం ద్వారా శాశ్వతంగా న్యాయపరమైన రక్షణ లభిస్తుందని విద్యార్థి సంఘాల నాయకులు అంటున్నారు. బీసీ విద్యార్థి సంఘాలు కూడా ఉద్యమాన్ని బలోపేతం చేసేలా కార్యాచరణ రూపొందిస్తుంది. రిజర్వేషన్లు 50 శాతం దాటకుండా ఎన్నికలు నిర్వహించే విషయంలో ప్రభుత్వము సుముఖంగా లేదు. బీసీల నుంచి వ్యతిరేకత వస్తుందని వారికి ఇచ్చిన మాట నిలుపుకోకపోతే భవిష్యత్తులో రాజకీయ సమస్యలు ఉత్పన్నమవుతాయని ప్రభుత్వము భావిస్తుంది. ఈ క్రమంలో సమస్య పరిష్కారం అయిన తర్వాతే ఎన్నికలకు వెళ్ళే బాగుంటుందని కాంగ్రెస్ నేతలు అనుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం , ప్రభుత్వము ముందు ఈ సమస్య సవాల్ గా మారింది. బిల్లు ఆమోదించాలని గల్లీ నుంచి ఢిల్లీ దాకా ఆందోళనలు చేపట్టినప్పటికీ కేంద్ర ప్రభుత్వము స్పందించలేదని పట్టనట్లుగా వివరించిందని కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. బిల్లు ఆమోదిస్తే సమస్య లేకుండా పోయేదని స్థానిక సంస్థల ఎన్నికలు అనుకున్న ప్రకారం గా జరిగేవని అంటున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానం కూడా 42 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలని ఆలోచనలో ఉంది. బీసీల రిజర్వేషన్ల పెంపుదల న్యాయ సమీక్షకు వెళుతుందని తెలిసిన కనీస జాగ్రత్తలు తీసుకోకుండా ప్రభుత్వము వ్యవహరించడం సరైనది కాదని ప్రతిపక్ష పార్టీల నాయకులు విమర్శిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ వైఖరిని తప్పుపడుతున్నారు. బీసీల రిజర్వేషన్లను కాంగ్రెస్ అపహాస్యం చేసిందని బిజెపి నేతలు అంటున్నారు. ఎక్కడ చూసినా రిజర్వేషన్, కోర్టు స్టే, ఎన్నికలు వాయిదా తదితర అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయి. స్థానిక సంస్థల సమరానికి సన్నద్ధమైన నేతల ఆశలన్నీ అడి ఆశలు అయ్యాయి. పార్టీ శ్రేణులంతా అయోమయంలో పడడంతో ప్రభుత్వము సమస్యను అధిగమించే విషయంలో చర్చలు సంప్రదింపులు కొనసాగిస్తుంది. ఆరు వారాలు ఆగాలా లేదా సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలా అనే అంశంపై ఆలోచిస్తున్నది. పాత రిజర్వేషన్ల ప్రకారం మాత్రం ఎన్నికలు జరిపేందుకు ప్రభుత్వము అంతగా మొగ్గు చూపటం లేదు. బీసీ సంఘాలు కూడా ఈ విషయాన్ని అంగీకరించటం లేదు. ఇక జరగబోయే పరిణామాలను వివిధ పార్టీల నాయకులు, పార్టీ శ్రేణులు, బీసీ సంఘాల నేతలు ఆసక్తిగా గమనిస్తున్నారు.

# తొలగని ఉత్కంఠ

### పాత విధానంలోనే స్థానిక ఎన్నికలకు ముందుకు వెళ్లవచ్చు
### స్థానిక సంస్థల ఎన్నికలపై ఎన్నికల సంఘానికి సూచించిన హైకోర్టు
### బీసీ రిజర్వేషన్ల ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై ఉత్తర్వులు జారీ
### ఈ నెల16న జరగనున్న క్యాబినెట్లో రిజర్వేషన్ల ప్రక్రియ పై ప్రత్యేక చర్చ
### ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించేదుకే మొగ్గు చూపుతున్న ప్రభుత్వం
### హైకోర్టు తాజా తీర్పుతో ప్రభుత్వ,ఎన్నికల సంఘం మధ్య వ్యూహాత్మక చర్చలు ప్రారంభం

భువనగిరి, అక్టోబర్ 11 ప్రభాతవార్త : స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియపై నెలలుగా కొనసాగుతున్న అనిశ్చితి ఇంకా తొలగలేదు. బీసీ రిజర్వేషన్ల అంశంపై దాఖలైన పిటిషన్లపై హైకోర్టు శుక్రవారం ఇచ్చిన కీలక తీర్పుతో రాజకీయ, పరిపాలనా వర్గాల్లో మళ్లీ చర్చలు మొదలయ్యాయి. ఎన్నికల ప్రక్రియను నిలిపివేయమన్న పిటిషనర్ల అభ్యర్థనను కోర్టు తిరస్కరించినప్పటికీ, 'ట్రిబుల్ టెస్ట్' విధానం తప్పనిసరిగా పాటించాల్సిందే అని స్పష్టం చేసింది. దీంతో మరోసారి గ్రామాల్లో రాజకీయ వాతావరణం వేడెక్కినట్లు కనిపిస్తుంది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తుందా, హైకోర్టు ఇచ్చిన తీర్పు మార్గదర్శకాల మేరకు ఎన్నికల నిర్వహణకు మరోసారి నోటిఫికేషన్ ఇస్తుందా తేలాల్సి ఉంది. రిజర్వేషన్ల ప్రక్రియపై ఈనెల 16న జరగనున్న క్యాబినెట్ సమావేశాల్లో ప్రత్యేక చర్చ జరిగే అవకాశాలు లేకపోలేదు.

**హైకోర్టు కీలక సూచనలు ...**

కోర్టు తన తీర్పులో ఎన్నికల నిర్వహణపై పూర్తి స్పష్టతనిచ్చింది .స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదని, అలాగే సుప్రీం కోర్టు గవాలి కేసు మార్గదర్శకాల ప్రకారం మాత్రమే కొనసాగించాలని,జీవో నంబర్లు 9, 41, 42 ను హైకోర్టు తాత్కాలికంగా నిలిపివేసింది. అయితే ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోలేదని కూడా పేర్కొంది. అంటే, పాత రిజర్వేషన్ విధానం ప్రకారం ఎన్నికలు నిర్వహించుకునే అవకాశాన్ని ప్రభుత్వం వినియోగించుకోవచ్చని సూచించింది.

**ప్రభుత్వంలో ఆలోచనల మల్లగుల్లాలు...**

తాజా తీర్పుతో ప్రభుత్వం ఎన్నికలను వాయిదా వేసే అవకాశం లేకుండా పోయింది. కానీ ట్రిబుల్ టెస్ట్ విధానం అనుసరణకు సంబంధించిన వివరాలను క్యాబినెట్లో చర్చించి తర్వాతే స్పష్టత ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ నెల 16న జరగనున్న రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ఈ అంశంపై ప్రత్యేక చర్చ జరగనుంది. న్యాయ శాఖ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఇప్పటికే నివేదికలు సిద్ధం చేస్తున్నారు.

**సుప్రీం కోర్టు దిశగా ప్రభుత్వం..**

హైకోర్టు తీర్పు వెలువడిన వెంటనే, ఉన్నతాధికార వర్గాలు సుప్రీం కోర్టు ద్వారానే తుది న్యాయం పొందాలన్న ఆలోచనలో ఉన్నాయని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తరపున అటార్నీ జనరల్ అభిప్రాయాన్ని తీసుకోవడం కూడా ప్రారంభమైంది.ట్రిబుల్ టెస్ట్ ప్రక్రియను పూర్తి చేయకపోతే ఎన్నికలు నిర్వహించరాదన్న తీర్పు సవాల్ చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వ వర్గాలు సంకేతాలిచ్చాయి.

**కోర్టు ఆదేశాలకు మేరకే ఎన్నికల సంఘం ముందుకు..**

కోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ముందుకు పోతుంది. కోర్టు మార్గదర్శకాల ప్రకారం మాత్రమే ముందుకు వెళ్తాము ని ఎన్నికల సంఘం ఇప్పటికే స్పష్టం చేసింది.

**వేడెక్కుతున్న రాజకీయ వాతావరణం...**

హైకోర్టు తీర్పు వెల్లడించిన నేపథ్యంలో మరోసారి గ్రామాల్లో రాజకీయ వాతావరణం వేడెక్కినట్లు కనిపిస్తుంది.ఇక రాజకీయంగా చూస్తే, ఈ తీర్పుతో బీసీ సంఘాలు ఆందోళనకు సిద్ధమవుతుండగా, ప్రతిపక్షాలు మాత్రం ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తున్నాయి.కాంగ్రెస్ నేతలు ప్రభుత్వం ట్రిబుల్ టెస్ట్ విధానం పాటించడంలో నిరక్ష ్యం చూపిందని బిజెపి అంటుండగా, బీసీలను బిజెపి మోసం చేస్తూ ఎన్నికలలో ప్రయోజనం పొందాలని కుట్రలు చేస్తుందని కాంగ్రెస్ నేతలు వేరువేరుగావిమర్శించుకుంటున్నారు. మొత్తంగా చూస్తే, హైకోర్టు తీర్పుతో ఎన్నికల ప్రక్రియపై తాత్కాలిక స్పష్టత వచ్చినా, ప్రయోగాత్మకంగా మాత్రం ఇంకా అయోమయం తొలగలేదు. ఈ నెల 16న నిర్వహించబోయే క్యాబినెట్లో హైకోర్టు విధించిన స్టే పై ప్రత్యేకంగా చర్చించే అవకాశాలు లేకపోలేదు.

# అధిక వడ్డీ ఆశ చూపి 50 కోట్లకు కుచ్చు టోపీ

**అమాయక ప్రజలు, ఏజెంట్ల ద్వారా వసూలు మోసం చేసిన నిందితున్ని అరెస్ట్.**

**2 కార్లు విలువైన డాక్యుమెంట్లు స్వాధీనం**




**నల్లగొండ, ప్రభాతవార్త, అక్టోబరు, ॥:!** !అధిక వడ్డీ ఆశ చూపి రూ.50 కోట్ల మేరకు ప్రజలకు కుచ్చు టోపి పెట్టిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు అతని వద్ద నుండి ఒక ఫార్చునర్ స్కార్పియో కారు, వ్యవసాయ భూముల డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుని వివరాలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ శనివారం తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశం లో వెల్లడించారు. పీఏ పల్లి మండలం వద్దిపట్ల (పలుగు తండా) గ్రామానికి చెందిన రమావత్ బాలాజీ నాయక్ రియల్ ఎస్టేట్ చేస్తూ ప్రజలకు అధిక వడ్డీ ఆశ చూపి కోట్ల రూపాయలు వసూలు చేశాడు అందుకు అనుగుణంగా ఏజెంట్లను నియమించుకున్నాడు. 2019లో డిగ్రీలో ఫెయిల్ అయిన తరువాత 2020 లో ఐస్ క్రీమ్ పర్లాల్ వ్యాపారం కొరకు బందువుల వద్ద 5 లక్షలు, 2 రూపాయల వడ్డీకి తీసుకొని వ్యాపారంలో నష్ట పోయినాడు. తరువాత రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని నిర్ణయించుకొని డబ్బులు 2 రూపాయల వడ్డీకి దొరకగపొగ 6 రూపాయల వడ్డీ ఇస్తానని ఆశ చూపి నమ్మించి. 10 లక్షలు ఒకరి వద్ద, 5 లక్షలు మరొకరి వద్ద తీసుకొని వడ్డీ చెల్లిస్తూ నమ్మించగా వీరిని చూసి మరి కొంత మంది ఏజెంట్లను పలుగు తండా!! చుట్టూ ప్రక్కల గిరిజన తాండలు, గ్రామాల నుండి ఏర్పాటు చేసుకొని అధిక వడ్డీ ఇస్తానని ఆశ పెట్టి వీరి వద్ద డబ్బులు తీసుకొని వారికి ప్రామిసరీ నోట్లు వ్రాసి ఇచ్చి నెలకు 10 రూపాయల వడ్డీ చెల్లించాడు . అతని విలా సవంతమైన జీవన శైలిని, ఖరిదైన కార్లు!! విల్లాలు కొనుగోలు చేసి జనాల నమ్మకాన్ని చూరగొన్నాడు.ఏజెంట్లుగా తన బందువులు,!! స్నేహితులుఉన్నారు. పుట్టనగండి తండా, గడ్డమీది తండా, చింతల్ తండా, నక్కల పేట తండా, పావురాల గట్టు, వద్ధిపట్ల గ్రామాల గిరిజన ప్రజల వద్ద అదిక వడ్డీ ఆశ చూపి వారి వద్ద డబ్బులు వసూలు చేసి వారికి ప్రామిసరీ నోట్లు వ్రాసి ఇచ్చి ఆ డబ్బులను బాలాజీ నాయక్ కి ఏజెంట్లు ఇచ్చేవారు. ఈ డబ్బులతో!! బందువుల, స్నేహితుల పేర్లతో వ్యవసాయ భూములు, ఇండ్లు ఖరీదైన కార్లు, బైక్ లు కొని జల్సాలు చేశాడు!! ఇంకా అధిక డబ్బులు వసూలు చేసే ఉద్దేశంతో నెలకు రూ. 10 వడ్డీ ఇస్తానని జనాలను నమ్మించి కోట్లలో డబ్బులు వసూలు చేసి వడ్డీ మాత్రమే ఇచ్చి బాదితుల వద్ద ఉన్న ప్రామిసరీ నోటు వెనుకల వడ్డీ ఇచ్చినట్లు వ్రాసి పాత ప్రామిసరీ నోటు తీసుకొని కొత్త ప్రామిసరీ నోటు అదే అసలు అమోంట్ కి వ్రాసి ఇచ్చేవాడు. వచ్చిన కోట్ల డబ్బులతో వైన్స్ పాప్ పర్మిషన్ ల కోసం సుమారు 2.3 కోట్లు, స్టాక్ మార్కెట్ ఇంట్రా డే ఆన్ (ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్), సాఫ్ట్వేర్ సొల్యూషన్ సాఫ్ట్వేర్ కంపెనీ లలో పెట్టుబడులు పెట్టి నష్ట పోయినాడు. బ్యాంక్ లో వచ్చే వడ్డీ కంటే 10 రేట్లు ఎక్కువ వడ్డీ ఇవ్వడం తో జనాలు ఆకర్షితులై బాలాజీ నాయక్ కి అధిక మొత్తంలో డబ్బులు ఇచ్చారు.గత కొన్ని నెలలుగా బాదితులకు అసలు, వడ్డీ డబ్బులు ఇవ్వలేక పోయే సరికి బాదితులు బాలాజీ నాయక్ పై వత్తిడి చేశారు. డబ్బులు ఇవ్వలేక బాలాజీ నాయక్ బాదితుల నుండి తప్పిచ్చుకొని పారిపోయాడు. 106 మంది బాదితులు మోసపోయారన్నారు .బాలాజీ నాయక్, బీనామి ఆస్తులను!!గుర్తించి ప్రభుత్వం ద్వారా జప్తు చేసి కోర్టు ద్వారా బాదితులకు న్యాయం చేస్తామన్నారు.!!!! బాదితులు నేరుగా వారి వద్ద ఉన్న పత్రాలతో గుడిపల్లి పోలీస్ వారిని సంప్రదించి కేసులు నమోదు చేసుకోవాలని సూచించారు. సమా వేశంలో సమావేశంలో దేవరకొండ ఏఎస్పి మోనిక, అడిషనల్ ఎస్పి రమేష్, పాల్గొన్నారు

## నేరాలు-దారుణాలు

# పడిపోయే దశలో ఉన్న విద్యుత్ స్తంభం

**చూసి చూడనట్టు అధికారుల యంత్రాంగం**



**ప్రభాతవార్త కేతేపల్లి అక్టోబర్ ॥** నడిల్గొండ జిల్లా కేతేపల్లి మండలం పరిధిలోని ఇనుపాముల గ్రామం నేషనల్ హైవే ఎన్ హెచ్ 65 రోడ్డు పనులు జరుగుతుండగా విద్యుత్ అధికారులు చూసే చూడనట్టు వ్యవ హరిస్తున్నారు, వర్షాకాలం రావడంతో వర్షాలు ఎక్కువ కురుస్తున్న సమయంలో చెరువు పక్కన ఆనుకొని ఉన్న విద్యుత్తు లైన్. చెరువు పక్కన ఉండటం వలన స్తంభము ఒరిగి పడిపోయే దశలో ఉన్నది, ఇటు వాహనదారులకు, రైతులకు వ్యవసాయ పనులు చేసుకుని వచ్చే సమయంలో ఎప్పుడు కూలిపోతుందో అనే భయము వెంటాడుతుంది, ఇటు రోడ్డు పనులు జరుగుతుండగా అధికారులు చూసి చూడనట్టు వ్యవ హరిస్తున్నారు, తక్షణమే విద్యుత్ అధికారులు ఒరిగిపోయే స్తంభాన్ని మరమ్మ తులు చేయించాలని ఇనుపాముల గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

**భువనగిరి రూరల్ అక్టోబర్ 11 ప్రభాతవార్త :** భువనగిరి పట్టణ కేంద్రం లోని జగదేవ్‌పూర్ రోడ్డులో మోటార్ సైకిల్ ని కారు ఢీ కోట్టిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణ కేంద్రంలోని చికెన్ సెంటర్లో పని చేస్తున్న ఎండీ యాఖుబ్(32) ద్విచక్ర వాహానం పై పహాడినగర్ నుంచి జగదేవ్‌పూర్ చౌరస్తాకు వెళ్తున్న సమయంలో ఆర్‌కే ఆసుపత్రి వద్ద వేనుక నుంచి వస్తున్న కారు ఢీ కోట్టడంతో తీవ్ర గాయాలు కాగా స్థానికులు 108కు సమాచారం ఇవ్వడంతో స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స మేరుగైన చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌కు తరళించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.


**PUBLIC NOTICE**

The General Public is hereby informed that my client **CH. SUNITHA, D/o CH. ANJAIAH,** Aged about 38 years, Occ: Advocate, R/o H.No.14-79, Plot no.79, Swaroop nagar, Uppal, M.M.Dist and she was filed the civil case vide OS.No. 596/2025 on the file of the Hon'ble I Addl Senior Civil Judge at Malkajgiri Dist at Neredmet for partition of the properties against her mother and other family members and the said case is pending for adjudication. I hereby given this public notice to all general public not to enter into any kind of transaction in respect of the below said properties with her mother and her elder sister namely CH. KUMARI and K.ANITHA respectively and no such transitions by in any manner like agreement of sale or subject to sale deed or mortgage and further appropriate legal action may be taken against any person or persons who has entered into any kind of transaction with the below said properties is not concerned and not binding on my client and my client also having a right to take legal steps against the said persons through the court of law. Hence This Notice

**SUIT SCHEDULE PROPERTY-A**

All that house property bearing H.No. 14-79, Plot No.79 in Sy.No.13, Adm.150 Sq.Yds, Situated at Beebisahebmaktha, Peerzadiguda, Boduppal (M), Medchal Dist (Old- R.R.Dist) and bounded by: North: Plot no.78, South : Plot no.8, East : 20' Road, West : Plot no.12

**SUIT SCHEDULE PROPERTY-B**

All that agricultural landed property of admeasuring AC.1.05 GTS in Sy. No. 490/1 situated at Guduru (V), Bibinagar (M), Yadari Bhongiri Dist (Old-Nalgonda Dist) and bounded by: North : Neighboring land, South : Neighboring land, East : Neighboring land, West : Neighboring land

**SUIT SCHEDULE PROPERTY-C**

All that agricultural landed property of admeasuring AC.1.00 GTS in Sy. No. 490A/1 situated at Guduru (V), Bibinagar (M), Yadari Bhongiri Dist (Old-Nalgonda Dist) and bounded by: North : Neighboring land, South : Neighboring land, East : Neighboring land, West : Neighboring land

**SUIT SCHEDULE PROPERTY-D**

All that agricultural landed property of admeasuring AC.1.39 GTS in Sy. No.492/1 situated at Guduru (V), Bibinagar (M), Yadari Bhongiri Dist (Old-Nalgonda Dist) and bounded by: North : Neighboring land, South : Neighboring land, East : Neighboring land, West : Neighboring land

**SUIT SCHEDULE PROPERTY-E**

All that House bearing no.1-92 admeasuring 158 Sq.Yds including open area in Grama kantam situated at Guduru (V), Bibinagar (M), Yadari Bhongiri Dist (Old-Nalgonda Dist) and bounded by: North : House of CH.Ramulu, South : Open Plot of neighbours, East : Road, West : House of Balanarasaiah

**SUIT SCHEDULE PROPERTY-F**

All that House plot admeasuring 242 Sq.Yds in Gramakantam situated at Guduru (V), Bibinagar (M), Yadari Bhongiri Dist (Old-Nalgonda Dist) and bounded by: North : Road, South : House of CH. Ramulu, East : House no.1-76, West : House no.1-93.

**Sd/- (M. RANGA SWAMY)**
**Advocate**
H.No.8-53/6, DWARAKANAGAR
UPPAL, M.M.DIST
**PH.No.9246356399**


# రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**





కట్టంగూర్, అక్టోబర్ 12, ప్రభాతవార్త తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుసంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. శనివారం మండలంలోని అయిటి పాముల, చెల్లు అన్నారం, గార్లబాయిగూడెం, ఈదులూరు, మునుకుంట్ల, కలిమెర, ముత్యాలమ్మ గూడెం, ఐకెపి, పిఎసిఎస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే వీరేశం ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ రైతు లందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాలలోనే ధాన్యం అమ్మి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని సూచించారు. అదేవిధంగా సన్నధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తుంది అని తెలియజేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందిలేకుండా చూడాలని ఆయా కేంద్రాల నిర్వాహ కులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ వై.శేఖర్ రెడ్డి , మండల తహశీల్దార్ విజయలక్ష్మి, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, డిటిసిఎస్ దీపక్ కుమార్, నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, మాజీ జడ్పీటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ, మాజీ ఎంపిపిలు రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, కొండ లింగస్వామిగౌడ్, పిఎసిఎస్ సీఈవో బండ మల్లారెడ్డి, ఎపిఎం ధర్మ బోయిన రాములు, సిసిలు మాజీ సర్పంచులు ఐతగోని నారాయణ, గడుసు శంకర్ రెడ్డి, బూరుగు శ్రీను, మాజీ ఎంపిటిసిలు వల్లపు శ్రీనివాస్రెడ్డి, పెద్ది యాదగిరి, మిట్టపల్లి శివ, మాద లింగస్వామి, ఐతగోని నర్సింహగౌడ్, బుచ్చాల వెంకన్న గౌడ్, సుంకరబోయిన వెంకన్న, ముక్కాముల శేఖర్, రెడ్డిపల్లి వీరస్వామి, ఐతగోని సైదులు, పిన్నపురెడ్డి మధురెడ్డి, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బిసిలకు రిజర్వేషన్లు కల్పించిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలి

**నల్గొండ టౌన్ అక్టోబర్ ॥, ప్రభాతవార్త:** ఈ నెల 14న జరిగే ఖిరాష్ట్ర వ్యాప్త బంద్‌ఖి ను విజయవంతం చేయాలని నల్లగొండ జిల్లా కేంద్రంలో ఉన్న అమరవీరుల స్థూపం వద్ద పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్ధన్ గౌడ్ మాట్లాడుతూ..బిసిల 42 శాతం రిజర్వేషన్లపై జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా ఈనెల 14న జరిగే రాష్ట్ర వ్యాప్త బంద్ చరిత్రలో ఎన్నడు జరగని విధంగా బిసి లోకం చేపట్టాలని గ్రామాల్లో సైతం ఈ బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు చట్ట సభలలో రిజర్వేషన్లు సాధించేంతవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ ఉద్యమం ప్రజాస్వామ్య బద్ధంగా బిసిల ఆత్మగౌరవం కోసం, అవమానాలకు వ్యతి రేకంగా కొనసాగుతుంది అన్నారు. హైకోర్టు ఎన్నికల ప్రక్రియను ఆపడం దురదృష్టకరమని, ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయ్యాక ఎన్ని కలను అపరాదని, గతంలో సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నాయని, ఆ ఆదేశాలకు విరుద్ధంగా వాయిదా వేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని అన్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని 56 శాతం బిసి ప్రజల హక్కులకు విఘాతం కలిగి స్తుందని, బీసిల ఆత్మగౌరవం దెబ్బతినడమేనని ఆవేదన వ్యక్తం చేశారు.




**PUBLIC NOTICE**


GENERAL PUBLIC is hereby informed that my client Sri Sappidi Ashok Reddy, S/o.S.Yadi Reddy, R/o.H.No.1-48, Panthangi Village, Choutuppal Mandal, Yadadri Bhongir District, T.G. had lost the original Sale Deed bearing Document No.11034/1989, Dated: 31-07-1989, regd. In S.R.O. Hyderabad East, pertaining to Plot No.48, in Sy.Nos. 148 and 149, admeasuring 240 Sq. Yards, situated at Kuntloor Village, Abdullapur met Mandal, Ranga Reddy District, bounded by North: Plot No.49, South: Plot No.47, East:25' Wide Road, West: Plot No.30, on 28-09-2025, while proceeding to a Xerox centre from his house. So, on behalf of my client I request the General Public to handover the said Original Sale Deed either to me or to my client if any one finds it, they will be rewarded suitably and I also warn in general that if anybody misuses the said original document they will be prosecuted/punished under the law of land and my client will not be held responsible for any transactions that are done by any miscreants and will not be binding on him.

**M/s. HEMANTH PRAVEEN KUMAR**
Advocate & Associates
D.No.4-7-340, Raghavendra
Nagar, Hayathnagar,
Hyderabad-501 505.
**Phone:93964 89059/99595 49918.**

## ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు జిల్లాలో 298 కేంద్రాల ఏర్పాటుకు చర్యలు

**నడిగూడెం, అక్టోబర్ 11, ప్రభాతవార్త :**

వానాకాలం వరి కోతలు ప్రారంభమవుతున్నాయి. ధాన్యం చేతికొచ్చే సమయం ఆసన్నమైంది. దీంతో ముందస్తుగా అధికారులు ధాన్యం కొనుగోలు కు చర్యలు చేపట్టారు. ఈ మేరకు ఎన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి అనే విషయమై చర్చించి నిర్ణయించారు. జిల్లాలో 298 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా పంట చేతికి వచ్చేసరికి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి సిద్ధంగా ఉంచి ధాన్యాన్ని కొనుగోలు చేసేలా కృషి చేస్తున్నారు. సన్న, దొడ్డు ధాన్యానికి వేరువేరుగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నారు. కేంద్రాల్లో సౌకర్యాలను కల్పించి రైతులకు ఇబ్బందులు కలగ కుండా చూస్తున్నారు. ఈ వానాకాలంలో జిల్లాలో 4.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని పౌరసరఫరాలశాఖ అధికారులు లక్ష్యంతో ఉన్నారు. రైతులు మధ్య దళారీలను ఆశ్రయించి నష్టపోకుండా ఉండేందుకు ముందుగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నారు. ఐకెపి ఆధ్వర్యంలో 168, ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలలో 132, ఇతర కొనుగోలు కేంద్రాలు 36 మొత్తంగా 298 ప్రారంభించి రైతులకు కేంద్రాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ధాన్యంలో తేమ శాతం కారణంగా ఇబ్బందులు ఏర్పడకుండా ఒక్కొక్క ధాన్యం కొనుగోలు కేంద్రంలో డ్రయర్లు, ప్యాడి క్లీనర్లు ఏర్పాటు చేస్తున్నారు. ధాన్యం కొనుగోలుకు 1.07 కోట్ల గన్ని బ్యాగులు అవసరం ఉండగా జిల్లాలో 50 లక్షల పైగా గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచారు. మిగిలిన గన్ని బ్యాగులు సాధ్యమైనంత తొందరలో కేంద్రాలకు రప్పించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ వానాకాలం జిల్లాలో వరి సాగు 4.82 లక్షల ఎకరాల్లో చేశారు. దిగుబడి అంచనా 10.30 లక్షల మెట్రిక్ టన్నులు వేశారు. మార్కెట్కు 4.30 మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అందులో సన్న రకం 2,36,289 మెట్రిక్ టన్నులు దొడ్డ రకం 1,94,591 మెట్రిక్ టన్నులు వస్తుందని అధికారులు అంచనా వేశారు. మూడు నాలుగు రోజుల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేలా అధికారులు కసరత్తు



## కోదాడ వార్త

## రాజకీయాల కోసమే బీసీ వాదాన్ని వాడుకుంటున్నారు

**పదవుల కోసమే బీసీ వాదాన్ని వాడుకుంటున్న ఆర్ కృష్ణయ్య**

**అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాలరాస్తున్న రాజకీయ నాయకులు**

**మునగాల మండల సిపిఎం కార్యదర్శి బుర్రి శ్రీరాములు**

**మునగాల, అక్టోబర్ 11, ప్రభాతవార్త:**

సగభాగానికి పైగా ఉన్న బీసీలకు స్థానిక ఎన్నికలలోనే కాకుండా అసెంబ్లీ, పార్లమెంట్ చట్టసభలలో ఇదే రిజర్వేషన్లను కేటాయించాలని సిపిఎం పార్టీ మండలకార్యదర్శి బుర్రి శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మునగాల మండల కేంద్రంలోని సుందరయ్య భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలలో గందరగోళాన్ని సృష్టించే విధంగా రాజకీయ నాయకులు ఉన్నారని తెలిపారు. బీసీలకు కేటాయించిన 42 రిజర్వేషన్లను అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయంతో అసెంబ్లీలో 42 శాతం బీసీల రిజర్వేషన్ల అనే జీవోను పాస్ చేసి పార్లమెంటుకు పంపించగా, బీసీ జాతీయనాయకుడు అని, జాతీయ అధ్యక్షుడిని అని చెప్పుకునే ఆర్. కృష్ణయ్య ప్రధానమంత్రి మోడీతో మాట్లాడి ఎందుకు పార్లమెంటులో పాస్ అయ్యే విధంగా కృషి చేయడం లేదో తెలపాలని అన్నారు. బీసీల పేరు చెప్పుకొని అనేక పార్టీలు మారుతూ ఎమ్మెల్యేగా, రాజ్యసభ సభ్యుడిగా పదవులు అనుభవిస్తున్నారు. తప్ప బీసీల కోసం, బీసీల హక్కుల కోసం




ఎలాంటి కృషి చేయడం లేదని అన్నారు. బీసీల కోసం బిజెపి నాయకులతో కొట్లాడి అయిన 42 శాతం రిజర్వేషన్లను పార్లమెంటులో ఆమోదించేలా చేయాలని లేదంటే వెంటనే రాజ్యసభకు రాజీనామా చేయాలని అన్నారు. బీసీలను అడ్డం పెట్టుకొని పదవి మీద వ్యామోహంతో వ్యవహరిస్తున్నారే తప్ప, బీసీలకు న్యాయం చేయాలన్న ఆలోచన లేకుండా బీసీల హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. బీసీ హక్కులు గాని, దేశ ప్రజల హక్కులు గాని, కార్మికుల సమస్యల హక్కులు గాని ప్రజల సమస్యలపై పోరాడే విధంగానే రాజకీయ విధానాలు ఉండాలని, అలాకాకుండా ఓట్ల రాజకీయం చేస్తున్న ఇలాంటి వారిని ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు బచ్చలకూర స్వరాజ్యం, కొంపెల్లి వెంకటనారాయణ, మండవ వెంకటాద్రి, బచ్చలకూర మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానంపై విద్యార్థులకు అవగాహన

**నడిగూడెం, అక్టోబర్ 11, ప్రభాతవార్త:**



విద్యార్థి దశనుండే ధ్యానం చేస్తే అనేక లాభాలు కలుగుతాయని సీనియర్ పిరమిడ్ మాస్టర్స్ కొండా ఉపేందర్, శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులకు ధ్యానం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ధ్యాన కార్యక్రమాల్లో పాల్గొంటే మానసిక ప్రశాంతతతో పాటు జ్ఞాపకశక్తి పెరుగుతుంది అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు ధ్యానం చేసి ధ్యాన శక్తిని ఉపయోగించుకొని అన్ని రంగాల్లో రాణించవచ్చన్నారు. క్లాసులో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు సులభంగా అర్థమవుతుందన్నారు. కనుక విద్యార్థులు ప్రతిరోజు రెండు పూటలా ధ్యానం చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో 20 నిమిషాలు పాటు ధ్యానం చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యాప్ పై రైతులకు అవగాహన

**నడిగూడెం, అక్టోబర్ 11, ప్రభాతవార్త:**

ఈ సంవత్సరం పత్తి సాగు చేసిన రైతులు పత్తి పంటను కొనుగోలు కేంద్రాల్లో అమ్మాలంటే ముందుగా స్లాట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ఒక యాప్ ను ప్రవేశపెట్టింది. అందులో పూర్తి వివరాలను నమోదు చేస్తేనే పత్తి కొనుగోలు కేంద్రాల్లో పత్తిని తీసుకుంటారు. ఈ యాప్ పై రైతులకు వ్యవసాయశాఖ, మార్కెటింగ్ శాఖ అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. ఈ మేరకు వారికి శిక్షణ కూడా ఇచ్చారు. రైతులకు అవగాహన కల్పించకపోతే ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. జిల్లాలో పత్తి కొనుగోలుకు ఆరు కేంద్రాలను ప్రారంభించేలా నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వ ము తీసుకొచ్చిన కొత్త నిబంధనతో రైతులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడంతో రైతులకు అవగాహన కల్పించక తప్పడం లేదు. రైతులు మొబైల్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని పేర్లు సాగు వివరాలు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఏ కొనుగోలు కేంద్రంలో పత్తిని విక్రయించాలి అనుకుంటున్నారు, ఎప్పుడు, ఎంతవరకు, ఏ మార్కెట్, జిన్నింగ్ మిల్లు, బ్యాంకు ఖాతా, పాస్ పుస్తకం తదితర వివరాలను యాప్ లో నమోదు చేస్తేనే పత్తిని కొనుగోలు కేంద్రాల్లో అమ్మే అవకాశం ఉంటుంది. రైతులు పండించిన పత్తిలో 12 శాతం కంటే ఎక్కువ తేమ ఉండకుండా చూసుకోవాలి. పొడువాటి దూది ఉంటే క్వింటాకు రూ. 8,110, మధ్యస్థంగా ఉంటే రూ. 7,100, కనీస మద్దతు ధర ప్రభుత్వం నిర్ణయించింది. రైతులు మొదట కపాస్ కిసాన్ యాప్ డౌన్లోడ్ చేసుకుని ఫోన్ నెంబర్ నమోదు చేస్తే ఓటిపి వస్తుంది. దానిని అందులో యాడ్ చేయాలి. తర్వాత చేంజ్ప్రొఫైల్, రిజిస్టర్ డీటెయిల్స్, బుక్స్లాట్, భూమినమోదు, స్లాట్, సేల్స్ తదితర సమాచారాన్ని పొందువర చాలి. ఒకవేళ రైతులు కౌలుకు తీసుకుని పత్తి సాగుచేస్తే వారి వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలో వ్యవసాయశాఖ, మార్కెటింగ్ శాఖ అధికారులు కపాస్ కిసాన్ యాప్ పై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తూ పత్తి కొనుగోళ్లలో ఇబ్బందులు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు.

## మదర్ డైరీ ని ఆదుకోవాలి

**పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి**

**ఆలేరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త:**



నష్టాల్లో కూరుకుపోయిన మదర్ డైరీ కి ప్రభుత్వం 70 కోట్లు గ్రాంటు ఇచ్చి ఆదుకోవాలని పాలరైతుల సంఘం నాయకులు బోళ్ల కొండల్ రెడ్డి అన్నారు శనివారం. ఆలేరు పట్టణం లో ఏర్పాటు చేసిన సమావేశం లో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పాలు పోస్తున్న రైతులకు 7 బిల్లులు పెండింగ్లో ఉండడం వల్ల రైతులు వారి కుటుంబాలను పోషించుకోవడం, పశుపోషణ కూడా భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో లీటర్ పాలకు నాలుగు రూపాయలు ఇన్సెంటివ్ ఉన్నదని ఇప్పుడు అధికారంలో ఉన్న పార్టీ ఐదు రూపాయలు ఇన్సెంటివ్ ఇస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేశారని అన్నారు. ఐదు రూపాయల ఇన్సెంటివ్ వెంటనే రైతులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సంస్థ అప్పుల్లో కూరుకుపోయిందని డైరీ ఆస్తులను అమ్మాలని చూస్తున్నారని నష్టాలకు రైతులు కారణము కాదని పాలకవర్గాలు చేసిన తప్పిదాలే దీనికి కారణమని అన్నారు. కష్టార్జితంతో ఆస్తులను కూడా పెట్టారని పాలకవర్గాలు అట్టి ఆస్తులపైన ఎంజాయ్ చేస్తున్నారని విమర్శించారు. ఈనెల 13న ఆలేరు పాలసీ శీతలీకరణ కేంద్రం లో జరిగే పాల రైతుల రౌండ్ టేబుల్ సమావేశం కు రైతులు రాజకీయ పక్షాలు రైతు సంఘాలు మేధావులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మంగ నరసింహులు, ఆర్ జనార్దన్, కళ్లెపు అడువయ్య, ఇమ్మడి రాంరెడ్డి, చెక్క వెంకటేష్, రామ్ గోపాల్ రెడ్డి, కొలనుపాక పాల చైర్మన్ మామిడాల సోమయ్య, ఇక్కుర్తి పాల సంఘం చైర్మన్ రాజయ్య, గొట్టిపాముల రాజు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల నిర్వహణకు ప్రత్యేక పిరియడ్లు క్రీడల్లో రాణించేలా చర్యలు

**నడిగూడెం, అక్టోబర్ 11, ప్రభాతవార్త:**

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి. ఉన్నత పాఠశాల ల్లో, జూనియర్ కాలేజీల్లో కూడా క్రీడలకు ప్రత్యేక తరగతులను కేటాయించారు. పాఠశాల స్థాయిలోనే క్రీడల్లో రాణిస్తే ఆ తర్వాత కళాశాల స్థాయిలో క్రీడల్లో మరింత నైపుణ్యం సాధించవచ్చు. విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యం సాధించినప్పుడే జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదుగుతారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కాలేజీల్లో క్రీడలకు ప్రత్యేక పీరియడ్స్ కేటాయిస్తూ ఇంటర్ బోర్డు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. జూనియర్ కాలేజీల్లో ప్రతివారము యోగా, ధ్యానం, క్రీడలు, ల్యాబ్ కు మూడు పిరియడ్లు కేటాయించాలని బోర్డు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో ఎనిమిది ప్రభుత్వ జూనియర్ కాలేజీలు 42 ప్రైవేట్ జూనియర్ కాలేజీలు ఉన్నాయి. క్రీడలకు సంబంధించి పిరియడ్స్ తప్పనిసరిగా నిర్వహించేలా తనిఖీలు చేస్తామని అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వ కాలేజీలతో పాటు ప్రైవేటు కాలేజీల్లో సైతం తప్పనిసరిగా అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఫిజికల్ డైరెక్టర్లు లేకపోయినప్పటికీ క్రీడానైపుణ్యాలు ఉన్న అధ్యాపకులకు శిక్షణ ఇచ్చి విద్యార్థు లకు క్రీడల్లో శిక్షణ ఇచ్చేలా ఇంటర్ బోర్డు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జూనియర్ కళాశాల స్థాయిలో విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే రాష్ట్ర జాతీయ స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలోనే ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఫిజికల్ డైరెక్టర్ల నియామకానికి చర్యలు తీసుకుంటా మని అధికారులు తెలిపారు.

## ప్రమాదానికి తానే కారణమని ఆటో డ్రైవర్ ఆత్మహత్య

**రాజాపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త:**



తన నిర్లక్ష్యం వల్లనే ఆటో ప్రమాదం జరిగిందని మనస్తాపానికి గురై రాజాపేట మండలం సోమవారం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ బొమ్మ కంటి నర్సింలు (39) గుర్తుతెలియని విషం తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. శనివారం మృతుడు బొమ్మకంటి నర్సింలు తల్లి బొమ్మ కంటి సావిత్రి రాజాపేట పోలీస్ స్టేషన్ లో చేసిన ఫిర్యాదు ప్రకారం ఎస్సై అనిల్ కుమార్ వివరాలు చెప్పారు. ఈనెల 10వ, తేదీ శుక్రవారం సోమారం గ్రామం నుండి ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని పాఠశాలకు తన ఆటోలో పిల్లల్ని తీసుకెళ్తుండగా కొలనుపాక సమీపంలో ఆటో బోల్తా పడి పిల్లలకి గాయాలు అయ్యాయి. ఈ సంఘటన తన వల్లే జరిగిందని మనస్తాపానికి గురైన డ్రైవర్ బొమ్మకంటి నర్సింలు శుక్రవారం మధ్యాహ్నం గుర్తు తెలియని విషయం తాగి అపస్మారక స్థితిలో ఉండగా చికిత్స నిమిత్తం జనగామ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా శనివారం వేకువజామున చికిత్స పొందుతున్న బొమ్మకంటి నర్సింలు మృతి చెందాడు. మృతుడు నరసింహులు తల్లి సావిత్రి ఫిర్యాదు మేరకు ఎస్సై అనిల్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. శవాన్ని పోస్టుమార్టం చేసిన అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహా స్వామి కొండపైన అలరించిన కూచిపూడి

## మహాత్మా జ్యోతిభాపులే సిల్వర్ జూబ్లీ వేడుకలు

**నాగార్జునసాగర్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:**

గురుకుల పాఠశాల కళాశాల ల ప్రాంగణం లో నావ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 25 వ సంవత్సరం సిల్వర్ జూబ్లీ మెడికల్ క్యాంపు కి ముఖ్య అతిథిగా హాజరై హెల్త్ క్యాంపు లోనికి తన గురువులను తన స్నేహితులను జూనియర్ లను కలిసి మెడికల్ క్యాంపు లోనికి ప్రతి డాక్టర్ ను కలిసి మాట్లాడి మెడికల్ క్యాంపు విజయవంతం కావాలని తెలిపిన మహాత్మా జ్యోతిభాపులే గురుకుల విద్యాలయాల సెక్రటరీ బి. సైదులు ఐ.ఎఫ్. ఎస్. అనంతరం పాఠశాల లోనికి విషయాలు తెలుసుకొని విద్యార్థి ఎదగటానికి కావలిసిన భోధనోపాకరణాలు ద్వారా విద్య అందించాలని ప్రతి ఒక ఉపాధ్యాయులు కష్టపడి పదవ తరగతి విద్యార్థులను రాష్ట్రస్థాయిలో మన పాఠశాల ఫస్ట్ లో ఉండాలని ఆర్.సి.ఓ.స్వప్న ను ప్రిన్సిపాల్ రవికుమార్ ను ఆదేశించారు. జూనియర్ కళాశాల విద్యార్థుల తో కలిసి తీపి గుర్తుకు ఒక ఫోటో దిగిన తర్వాత డిగ్రీ కళాశాల విద్యార్థులతో మాట్లాడుతూ జీవితంలో ఎదగాలంటే మీరు తీసుకునే నిర్ణయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. సాగర్ క్యాంపస్ లో ఉన్న డిగ్రీ కళాశాల, నూతన భవనం



కట్టే 2సంవత్సరాల వరకు నిడమానూర్‌కు ఆ తర్వాత తిరిగి సాగర్ క్యాంపస్ లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నావ కన్వీనర్ భాస్కర్ రెడ్డి, నావ ఫౌండర్ చిట్ల. చక్రపాణి నావ సెక్రటరీ శివాజీ నావ ట్రెజరర్ చార్టెడ్ అకౌంటెంట్ సైదులు 25వ మెడికల్ క్యాంపు సమన్వయ కర్త కొత్తపల్లి.నితీష్ ఏన్.ఎస్. ఎస్ కాలేజీ కో ఆర్డినేటర్ జన.నాగరాజు ఏన్. సి. సి. ఆఫీసర్ వెంకటేష్ పాఠశాల కళాశాల ఏ. టీ. పి సంతోష్. సరిత, పాఠశాల హెల్త్ సూపర్ వైజర్ ఏ. రజిని పాఠశాల కళాశాలల పి. ఇ. టీ నర్సింహా,పి.డి లు అరుణ జ్యోతి పూర్వ విద్యార్థులు పాఠశాల కళాశాలల విద్యార్థులు అధ్యాపకులు పాల్గొని విజయవంతం చేశారు.

## అవయవదానలతో ఎనిమిది మంది జీవితాల్లో వెలుగు నింపిన సైదులు

**కుమారుడి అవయవాలు దానం చేసిన తల్లిదండ్రులు**

**చాడ గ్రామంలో విషాద ఛాయలు**

**మోటకొండూర్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:**



మోటకొండూర్ కన్ను తెరిస్తే జననం కన్ను మూస్తే మరణం. ఈ రెండింటి మధ్యే మనిషి జీవితం అని వింటూనే ఉంటాం. పుట్టడం, గిట్టడం ఏ ఒక్కరి చేతిలో ఉండేవి కావు కానీ మరణశయ్య పై ఉంటూ అవయవాలను దానం చేయడం ఒక గొప్ప కార్యంగా చెప్పవచ్చు. మట్టిలో కలిసే అవయవాలు మరో మనిషి శరీరంలోకి వెళ్లి అవి నిత్య చేతనంగా నిలుస్తాయి. అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న కుమారుడు ఇక లేడని తెలిసి ఆ కన్నోళ్లు గుండెలవిసేలా రోదించారు. ఆ బాధను దిగమింగుకొని అవయ వదానానికి అంగీకరించారు. పుట్టెడు దుఃఖంలోనూ తమ బిడ్డ మరో ఎనిమిది మందికి పునర్జన్మ ప్రసాదిస్తే చాలంటూ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ హృదయ విదారక ఘటన మోటకొండూర్ మండలంలోని చాడ గ్రామంలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. యాదా ద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం చాడా గ్రామానికి చెందిన గంధమల్ల లక్ష్మి ౣ రాములు దంపతులకు ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు శ్యామ్, చిన్న కుమారుడు సైదులు, గందమల్ల సైదులు (27) అక్టోబర్ 2 న దసర పండుగ రోజు చాడ గ్రామంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. చికిత్స నిమిత్తం హైద్రాబాద్ లోని కామినేని ఆసుపత్రికి తరలించిగా చికిత్స అందిస్తున్న డాక్టర్ లు అతనికి బ్రెయిన్ డెడ్ అయినట్లుగా నిర్ధారించారు. దీంతో వారి తల్లిదండ్రులు గంధమల్ల లక్ష్మి ౣ రాములు కు వైద్య బృందం జీవన్ ధన్ పై అవగహన కల్పించారు. వారి కుటుంబం కూడా తమ కొడుకు మరణించినా కూడా మరో కొన్ని జీవితాలకు వెలుగు నింపుతున్నాడని తమ కొడుకు అవయవాలు దానం చేయడానికి అంగీకరించారు. దీంతో సైదులు మరణిస్తూ కూడా మరో 8 మంది జీవితాల్లో వెలుగు నింపుతు న్నాడు. సైదులు మరణంతో చాడ గ్రామంలో విషాదాచాయలు అలుముకున్నాయి.

## వృద్ధురాలి పై దాడి.. బంగారు గొలుసు చోరీ

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 11:**



వృద్ధ మహిళపై దాడి చేసి బంగారు పుస్తెలతాడు దోచుకున్న సంఘటన అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసు కుంది. పోలీసుల కథనం ప్రకారం అనుముల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన సత్తెమ్మ ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో నరేందర్ అనే వ్యక్తి అక్కడికి వచ్చి ఆమెపై దాడి చేసి మెడలో ఉన్న సుమారు మూడు తులాల బంగారు పుస్తెల తాడు లాక్కొని పారిపోయినట్లు స్థానికుల సమాచారం. గాయపడిన బాధితు రాలుని కుటుంబ సభ్యులు హాలియాలోని ఆదిత్య ఆసుపత్రికి తరలించారు. అనంతరం బాధితురాలి కుమారుడు అయితే గోని శ్రీనివాస్ హాలియా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు రాబరీ (దోపిడీ) కేసు నమోదు చేశారు. ఈ కేసు దర్యాప్తును హాలియా సీఐ సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తూ నిందితుడిని పట్టుకునేందుకు పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు సాగిస్తున్నారు. వారి వెంట ఎస్సై సాయి ప్రశాంత్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బీసీ ల పై కాంగ్రెస్ పార్టీ కపట ప్రేమ

**బీజేవైఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి నీరటి చంద్రమోహన్**

**రాజాపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త :**



కాంగ్రెస్‌పార్టీ బీసీ ల పై కపటప్రేమ చూపిస్తున్నదని బిజెపి యువమోర్చా రాష్ట్ర మాజీ కార్యదర్శి నేరటి చంద్రమోహన్ ఆరోపించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఢిల్లీలో మహా ధర్నా పేరుతో బీసీలకు న్యాయం చేస్తామని రాహుల్‌గాంధీ ధర్నాలో పాల్గొననప్పుడే బీసీలను మోసం చేయడానికి కాంగ్రెస్ పార్టీ ప్రవర్తించినట్లు అర్థమైనది అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీని ప్రజలు నమ్మి ఓటేస్తే అన్ని రంగాలలో విఫలంచెంది అన్యాయం చేశారని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ ప్రజల మధ్య కులాల మధ్య విద్వేషాలు పెంచుతూ రెచ్చగొట్టే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ స్థానిక ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బొందపెట్టడం ఖాయం అని పిలుపునిచ్చారు.

## యూ. కే. టి. ఎ. ఆధ్వర్యంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవం

**యాదగిరిగుట్ట, అక్టోబర్ 11, ప్రభాతవార్త:**



యూ.కే.టి.ఎ ఆధ్వర్యంలో స్కాట్లాండ్ దేశంలోని ఎడింగ్ బరో మహా నగరంలో హిందూ మందిర్ లో శ్రీ స్వామివారి కల్యాణోత్సవం శనివారం ఘనంగా సాంప్రదాయ బద్ధంగా జరిగింది. ముందుగా శ్రీ స్వామివారి సుప్రభాతసేవ, ఆరాధన అనంతరం శ్రీ స్వామివారి అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగరంలోని అనేక హిందూ భక్తులు విచ్చేసి స్వామివారి అభిషేక కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణోత్సవాన్ని జయప్రదం చేసారు. కళ్యాణోత్సవంలో భాగంగా యునైటెడ్ కింగ్ డోమ్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ నృసింహా వైభవం నృత్య నాటిక ప్రదర్శన జరిగింది. అనంతరం పేరిణి నృత్యం భక్తులను అత్యంతగా ఆకర్షించింది.

## పొగాకు రహిత యువత సమాజ నిర్మాణం జరగాలి

**రాజాపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త :**

రాజపేట లోని గురుకుల పాఠశాల కళాశాలలో పొగాకు రహిత యూవత కార్యక్రమంలో భాగంగా శనివారం రాజంపేట ప్రాథమిక కేంద్రం ఆధ్వర్యం లో ర్యాలీ నిర్వహించి అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థులకు పొగాకు పట్ల విద్యార్థుల కు సిగరెట్లు, బీడీలు, గుట్కా, జర్దా, పాన్ మసాలా, స్నఫ్, హుక్కా వంటి రూపాల్లో ఉపయోగించే పొగాకు వాడకం వల్ల కలిగే హానులు ఏ విదంగా ప్రమాదం కలిగే విధానాన్ని హేచ్. ఈ. ఒ. భీకు నాయక్ విద్యార్థులకు వివరించారు. క్యాన్సర్ లో ముఖ్యంగా నోటి క్యాన్సర్, ఊపిరి తిత్తుల క్యాన్సర్, గొంతు క్యాన్సర్, హృద్రోగాలు గుండెపోటు, రక్తపోటు, శ్వాస సంబంధిత వ్యాధులు ఆస్తమా, బ్రాంకైటిస్, ఊపిరి తిత్తుల బలహీనత, దంత సమస్యలు దంత క్షయం, శరీరానికి హానికరమైన నికోటిన్ అనే రసాయనం వల్ల మత్తు అలవాటు ఏర్పడుతుందని, ఇతరులు పొగ త్రాగి వదిలిన పొగ వప్లిల్లలు, గర్భిణీలు ఇతరులకు కూడా ప్రమాదం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చందన , హెచ్ ఈ ఓ భీకు నాయక్, హెచ్ వి విజయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ ఉపేందర్, ప్రిన్సిపాల్ సుధాకర్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# నాగార్జున సాగర్ వార్త



## వ్యవసాయ అనుబంధ రంగాల ప్రోత్సాహానికి ప్రత్యేక ప్రాజెక్టులు

**త్రిపురారం. ప్రభాతవార్త:**



దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటి వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరచడంలో భాగంగా బంధువులు అని అనుబంధ రంగాలను ప్రోత్స హించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు ప్రాజెక్టులను శనివారం దేశ ప్రధాని ప్రత్యక్ష ప్రసారం ద్వారా దేశ ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా స్థానిక కంపసాగర్ కృషివిజ్ఞాన కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో నూతన ఆవిష్కరణలైన వ్యవసాయానుబంద రంగ ప్రాజెక్టులైన అపరాల, నూనె గింజల సాగు, మత్స్య పరిశ్రమ, ఆహార రంగా ల్లో వస్తున్న పలుమార్పులను తీసుకువచ్చే లక్ష యంతో ప్రవేశపెట్టిన ఈ ప్రాజెక్టులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ గ్రామాల రైతుల సమక్షంలో దృశ్యశ్రవణ విధానంలో ప్రత్యక్ష ప్రసారంలో రైతులకు వివరించిన్నట్లు కృషి విజ్ఞాన కేంద్రం ఇంచార్జ్ కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రాములమ్మ, హిమబిందు, ఏఆర్ఎస్ ఇంచార్జ్ డాక్టర్ లింగయ్య, ఏడిఏ లు సరిత, వేణుగోపాల్, జిల్లా వ్యవసాయ అధికారులు పరిసర గ్రామాలరైతులు తదితరులు పాల్గొన్నారు.

## రామ్మూర్తి యాదవ వర్ధంతి వేడుకలు

**త్రిపురారం. ప్రభాతవార్త:**



చలకుర్తి మాజీ శాసనసభ్యులు గుండెబోయిన రామ్మూర్తి యాదవ్ ఆరవ వర్ధంతి శనివారం మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో పాటు అభిమానులు పార్టీ నాయకుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల సిద్ధంగా నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ ఇచ్చిన స్ఫూర్తితో బలహీన వర్గాల సంక్షేమం కొరకు అహర్నిశలు శ్రమించిన రామ్మూర్తి యాదవ్ స్ఫూర్తితో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గుండెబోయిన కోటేష్ యాదవ్, గుండెబోయిన నగేష్ యాదవ్, రామలింగయ్య, రాంబాబు తదితరులున్నారు.

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేకపోయినా, అభివృద్ధి పై తగ్గేది లేదు

**రాష్ట్రంలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లకు**

**రూ.22,500 కోట్లు మంజూరు**

**రాష్ట్ర రెవెన్యూ, గృహానిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి**



*నేలకొండపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:*
రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగలేకపోయినా, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు పట్ల తగ్గేది లేదని రాష్ట్ర రెవెన్యూ, గృహానిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. శనివారం ముజ్జుగూడెం గ్రామం నందు గువ్వలగూడెం టూ ముజ్జుగూడెం వరకు రూ.2.60 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు, పైనంపల్లి గ్రామంలో రూ.15 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేదని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం పట్ల వెనక్కి తగ్గటం లేదని అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేసున్నట్టు ఆయన చెప్పారు. ఉచిత విద్యుత్, రూ.500 లకు.గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. 25 లక్షల మంది రైతులకు, రూ.2 లక్షల వరకు రుణమాఫీ కింద రూ.21 వేల కోట్లు ప్రభుత్వం ఏర్పడ్డ 9 నెలలోనే అందించామన్నారు. రైతు భరోసా సహాయం రూ.12 వేలకు పెంచి నట్లు చెప్పారు. ఒకేసారి 9 రోజులలో రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేసినట్లు చెప్పారు. 11 లక్షల నూతన రేషన్ కార్డులు జారీ చేసినట్లు చెప్పారు. పాత రేషన్ కార్డులలో 17 లక్షల కొత్త పేర్లు నమోదు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. సన్న ధాన్యం మద్దతు ధరతో పాటు బోనస్ కూడ మొదటి విడత అందిచినట్లు ఆయన చెప్పారు రాష్ట్రంలో రూ.22.500 వేల కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు చెప్పారు. రాబోయే మూడేళ్లలో అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామని అన్నారు. ప్రతీ సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ఖాతాలో నగదు జమ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. పేదల పక్షపాతి ఇందిరమ్మ ప్రభుత్వంను ప్రజలు ఆదరించి ప్రభుత్వంకు వెన్నంటి ఉండాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ రమేష్, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, రాయపూడి నవీన్, వంగవీటి నాగేశ్వరరావు, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, మామిడి వెంకన్న, జెరిపోతుల సత్యనారాయణ, మేళ్లచెరువు నాగేశ్వరరావు, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజని, కడియాల శ్రీనివాసరావు, గుండా బ్రహ్మం, వాసంశెట్టి వెంకటేష్, కడియాల నరేష్, గూడవల్లి రాంబ్రహ్మం, వేగినాటి లక్ష్మీ  ృ నరసయ్య, కొమ్మూరి నరేష్, మీసా నాగేశ్వరరావు, పులిమి వీరారెడ్డి, ఆరెకట్ల గురవయ్య, గుడిబోయిన వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.




## ఉచిత పశువైద్య శిబిరం



*మర్రిగూడ,11అక్టోబర్,ప్రభాతవార్త:*
మర్రిగూడ మండలం రాజాపేటతండా గ్రామంలో శనివారం పశువైద్య,పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్యశిభిరం నిర్వహించారు.ఈ శిభిరంలో 12గేదెలు,4 ఆవులకు చూడి పరీక్షలు,14గేదెలు,6 ఆవులకు గర్భకోశ చికిత్సలు,16 గేదెలకు సాధారణ చికిత్సలు చేసినట్లు డాక్టర్ సురేందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డా.యమున,ఎ.ఎల్లేష్,సహాయకులు శివ,రైతులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ కేసు విచారణ



*చండూరు రూరల్,11అక్టోబర్,ప్రభాతవార్త:*
చండూరు మండలం గుండ్రపల్లి గ్రామానికి నల్లగొండ డిఎస్పీ శివరాంరెడ్డి శనివారం విచ్చేసి ఎస్సీ,ఎస్టీకేసు విచారణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో చండూరు ఎస్ఐ ఎన్.వెంకన్న,పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి ప్రజా ప్రభుత్వం: మంత్రి పొంగులేటి

*తిరుమలాయపాలెం, అక్టోబర్11(ప్రభాత వార్త)*
పేదల పక్షపాతి, పేదవాడికి అండగా, పేదవాడి కోసం పనిచేసే ప్రభుత్వమే మన ఇందిరమ్మ ప్రభుత్వమని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.శనివారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. పాతర్లపాడు గ్రామంలో పాతర్లపాడు నుండి లకావత్ తండా వరకు రూ. 1.32 కోట్ల అంచనా వ్యయంతో బీటీ రోడ్డు, జోగులపాడు గ్రామంలో జోగులపాడు నుండి తిలావత్ తండా వరకు రూ. 90 లక్షల అంచనా వ్యయంతో బీటీ రోడ్డు, రూ.10 లక్షల అంచనా వ్యయంతో అంతర్గత సీసీ రోడ్లు, జల్లెపల్లి గ్రామంలో రూ. 30 లక్షల అంచనా వ్యయంతో అంతర్గత సిసి రోడ్లు, హైదర్ సాయిపేట గ్రామంలో రూ. 10 లక్షల అంచనా వ్యయంతో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలులో వెనక్కి తగ్గడం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో



ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, పీఆర్ ఇఇ మహేష్ బాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మిక సంఘం మహాసభను విజయవంతం చేయాలి



*తుర్కపల్లి, అక్టోబర్ 11 ప్రభాత వా*
క్తల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాల్గవ మహాసభను ఈనెల 28వ తేదీన చౌటుప్పల్లో నిర్వహిస్తున్నట్లు ఇట్టి మహాసభను విజయవంతం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మారగోని శ్రీరామ్ మూర్తి అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో దత్తాయ పల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లుగీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు కొక్కొండ లింగయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటేష్ గౌడ్, సోషల్ మీడియా మండల కన్వీనర్ కొంన్నడ బాలయ్య గౌడ్, ,ఎరుకల స్వామి గౌడ్, కరె రాజ్ కుమార్ గౌడ్, నాయకులు, కొంన్నడ నర్సింలు గౌడ్,పాల బాల్ శెట్టి గౌడ్,పాల జెమ్మయ్య గౌడ్,కూరెల్లి రాజాలు గౌడ్, పాల నర్సింలు గౌడ్,పాల సత్తయ్య గౌడ్,పాల చంద్రయ్య గౌడ్,పాల హరీశ్ గౌడ్,మార్క మల్లేష్ గౌడ్,కానుగు శ్రీను గౌడ్, బాల్ రాజ్ గౌడ్, పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం..

*కూసుమంచి, అక్టోబర్ 11 (ప్రభాతవార్త) :*
మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం (నేడు) విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని కూసుమంచి ఏఈ అశోక్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. గట్టుసింగారం సబ్ స్టేషన్ పరిధిలోని గట్టుసింగారం, మల్లేపల్లి, గన్యాతండా గ్రామాలలో ఇంటి అవసరాలు, వ్యవసాయ వినియోగ లైన్ల మరమ్మతుల కారణంగా సరఫరా అంతరాయం ఉంటుందని తెలిపారు. వినియోగదారులు, రైతులు సిబ్బందికి సహకరించాలని ఏఈ కోరారు.

## పాత కక్షల నేపంతో నాటుకోళ్లను చంపారని పోలీస్ స్టేషన్ లో పిర్యాదు.!

*తిరుమలాయపాలెం, అక్టోబర్ 11(ప్రభాత వార్త)*
పాత కక్షలను మనసులో పెట్టుకొని నాటుకోళ్లపై విషప్రయోగం చేసిన సంఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. బంధంపల్లి!!!గ్రామానికి చెందిన కోడి రామకృష్ణ అనే వ్యక్తి పెంచుకుంటున్న నాటు కోళ్ల శుక్రవారం సాయంత్రం ఇంటికి చేరుకోకపోవడంతో, ఉదయాన్నే పెరుగు మల్లయ్య పొలంలో చూడగా 24 కోళ్ళు చనిపోయి ఉన్నాయని రామకృష్ణ తెలిపారు. గతంలో కోడి రామకృష్ణ, పెరుగు మల్లయ్య ఇద్దరికి ఇంటిదారి విషయంలో గొడవజరగగా అది మనసులో పెట్టుకొని పెంచుకుంటున్న నాటు కోళ్ల పై పెరుగు మల్లయ్య భార్య లక్ష్మీ  ృ వారి ఇద్దరు కుమారులు మహేష్,నరేష్ అను ముగ్గురు కలిసి శుక్రవారం బియ్యం,టమాటలో విషయాన్ని కలిపి పొలంలో కుప్పలు కుప్పలుగా పెట్టడంతో దాదాపు 24 కోళ్ల వరకు మృత్యువాత పడ్డాయని రామకృష్ణ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో వారిపై పిర్యాదు చేసినట్టు ఆయన తెలిపారు.

## రామా శ్రీనును పరామర్శించిన మంత్రి పొంగులేటి..



*కూసుమంచి, అక్టోబర్ 11 (ప్రభాతవార్త) :*
కూసుమంచి మండలంలోని పలు గ్రామాలలో రాష్ట్రరెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కొన్ని ప్రైవేటు కార్యక్రమాలలో పాల్గొన్నారు. మునిగేపల్లి గ్రామంలోని కాంగ్రెస్ నాయకుడు రామా శ్రీను తల్లి ఇటీవల కాలంలో మరణించగా మంత్రి శనివారం రామా శ్రీనును పరామర్శించారు. ఈ సందర్భంగా ముందుగా మంత్రి పొంగులేటి రామా కళావతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ భగవంతుడు ఇలాంటి సందర్భంలో బాధిత కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. శ్రీను కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఈశ్వరమాధారం గ్రామంలో మరో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రివెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి



**ప్రభాతవార్త కేతేపల్లి అక్టోబర్ 11**

కేతేపల్లి మండలంలోని ఇనుపాముల గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య. ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వం అవలంబిస్తున్న అలసత్వపు చర్యలపై, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన రైతులతో మాట్లా డారు. అనంతరం మీడియాతో మాటా ్లడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ మూర్ఖపు చర్యలతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వానా కాలంలో పండిన పంటను కొనుగోలు చేసే చర్యలు ప్రభుత్వం ఇప్పటి వరకు తీసుకోలేదు. మంత్రులకు, ఎమ్మెల్యే లకు అధికారుల మధ్య సఖ్యత లేదు. సీఎం రేవంత్ రెడ్డి రైతులను, వారి అవసరాలను గాలికి వదిలేశారు. సీఎం ఇప్పటి వరకు పండించిన పంటకు మద్దతు ధర ఇస్తామని, కొనుగోలు వేగంగా జరపాలని, కొనుగోలు చేయడానికి కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేయాలని రివ్యూలు చేసిన దాఖలాలు లేవు. కేసీఆర్ హయాంలో పంట చేతికి రాగానే అధికారులు, మిల్లర్లు కలిసి రివ్యూ మీటింగులు నిర్వహించి, సమన్వయంతో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసేవాళ్లం. రైతు పంట కాపాడేందుకు అప్పుడు ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకునేది కానీ ఇప్పుడు ఆ సమన్వయం, ఆ శ్రద్ధ కనిపించడం లేదు. అలాగే కేసీఆర్ పాలనలో రైతుబంధు, రైతు బీమా, ఉచిత 24 గంటల విద్యుత్ వంటి పథకాల ద్వారా తెలంగాణ రైతుకు గౌరవం దక్కింది. బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు ఆనందంగా ఉండేవాళ్లు కానీ ఇప్పుడు ప్రభుత్వ నిరక్ష్యంతో రైతు ఆందోళనలో ఉన్నాడు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అవలంభిస్తున్న చర్యలతో రాష్ట్ర అభివృద్ధి 30 ఏండ్లు వెనక్కి వెళ్లింది. కేసీఆర్ హయంలో దేశానికి అన్నం పెట్టిన ఘనత తెలంగాణ రైతన్నలది. నేడు రైతుల శ్రమను కాంగ్రెస్ నాయకులు దోచుకుతింటున్నారు. కేసీఆర్ చేసిన దానికంటే గొప్పగా చేస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ నాయకులు నేడు రైతులను నట్టేటా ముంచారు. బిసిలకు 42!! రిజర్వేషన్లు అనేది కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న నాటకం అనేది తేట తెల్లమయి పోయింది. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన నాటి నుండి చేసింది ఏమిలేక ఎన్నికలు పెట్టే పరిస్థితిలో కూడా లేదు. 22 నెలలు గడుస్తున్నా గ్రామాలకు సర్పంచ్లు లేక గ్రామాల అభివృద్ధి కుంటున పడింది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు అధికార దాహంతో పాలనను గాలికి వదిలేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు బుద్ధి తెచ్చుకొని తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, రైతులకు కనీస మద్దతు ధర కల్పించాలి. లేనిపక్షంలో రైతుల పక్షాన మరింత పోరాటం చేస్తాం అని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మాజీ మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, కేతేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు మారా వెంకటరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సైదిరెడ్డి, ఇనుపాముల మాజీ సర్పంచ్ జాల వెంకటరెడ్డి, బొబ్బనీ సురేష్, సత్యనారాయణ గౌడ్, పాల్గొన్నారు.

# తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా మహాసభను విజయవంతం చేయాలి

### జిల్లా ఉపాధ్యక్షుడు పానుగుల్ల అచ్చాలు



**చిట్యాల రూరల్, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** ఈ నెల 20న చిట్యాల మండల కేంద్రంలో జరుగనున్న తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్గొండ జిల్లా 4వ మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పానుగుల్ల అచ్చాలు పిలుపునిచ్చారు. శనివారం చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో జిల్లా మహాసభల సందర్భంగా రూపొందించిన కరపత్రాన్ని కార్మిక సంఘం నాయకులతో కలిసి ఆయన విడుదల చేసి మాట్లాడారు. కల్లుగీత కార్పోరేషన్ కు రాష్ట్ర ప్రభుత్వం రూ. 5వేల కోట్లు బడ్జెట్ కేటాయించాలని, ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి ఉచితంగా ఇవ్వాలని, తాటి, ఈత, ఖర్జూర హైబ్రిడ్ మొక్కలను ఉచితంగా ఇచ్చి నీటి సౌకర్యం కల్పించాలన్నారు. కల్లులోని పోషకాలను, ఔషద గుణాలను ప్రభుత్వమే విస్తృతంగా ప్రచారం చేసి మార్కెట్ సౌకర్యం కల్పించడంతో పాటు నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలు నెలకొల్పి, గౌడ యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. గ్రామాల్లో అభివృద్ధి పేరిట తాటి, ఈత చెట్లు నరికేసిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునే విధంగా కొత్త చట్టం తీసుకురావాలని సూచించారు. అర్హులైన వారందరికి సభ్యత్వం, గుర్తింపు కార్డులు కొత్త జిల్లా పేర్లతో అందజేయాలని, వృత్తిలో ప్రమాదానికి గురై చనిపోయిన వారి కుటుంబాలకు, శాశ్వత వికలాంగులకు రూ. 10 లక్షలు, తాత్కాలిక వికలాంగులకు రూ. లక్ష చొప్పున ఎక్స్ గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మెడికల్ బోర్డు విధానం తక్షణమే రద్దుచేసి, చనిపోయిన వారి పిల్లలకు ఉచిత విద్య, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. బెల్టు షాపులను తక్షణమే తొలగించి, మద్యనిషేధం దశలవారిగా అమలు చేయాలని, వారానికి రెండు రోజులు లిక్కర్ డ్రైడేగా ప్రకటించాలని ఆయన సూచించారు. గీత కార్మికుల పెండింగ్ ఎక్స్ గ్రేషియా వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమహాసభలకు రాష్ట్ర అధ్యక్షుడు యం.వి. రమణ, ప్రధానకార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మాజీ రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు లతో పాటు పలువురు నాయ కులు హాజరు కానున్నారని, జిల్లాలోని గీత కార్మికులు, నాయకులు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో బొడిగె అంజయ్య గౌడ్, బొడిగె బక్కశెట్టి, కొయగూర నర్సింహా, బొడిగె బాలరాజు, బత్తుల నర్సింహా, దోర్నాల రామచంద్రం, బొడిగె ప్రభాకర్, రత్నం శంకరయ్య, కొయగూర వెంకటేష్, బొడిగె శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు ధాన్యంను ప్రభుత్వమే కొంటుంది

**నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 11**





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాత ప్రభుత్వమని నకరికల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. రైతుల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వారికి కావలసిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అహర్నిశలు ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. నార్కెట్పల్లి మండలంలోని వివిధ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. శనివారం మండలంలోని బ్రాహ్మణ వెల్లంల, కొండపాక గూడెం, నెమ్మాని, జువ్విగూడెం, నక్కలపల్లి, బెండలపహాడ్, పల్లెపహాడ్, అమ్మనబోలు, బాజకుంట, అక్కెనపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. రైతులకు అందించే ఎరువుల పట్ల కేంద్ర ప్రభుత్వం చేస్తున్న జాప్యాన్ని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిలదీసిందని, ఇది పూర్తిగా రైతుల పక్షపాత ప్రభుత్వం అని ఆయన అన్నారు. రైతులు పండించిన చివరి ధాన్యపు గింజలు వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని దళారులను నమ్మి మోసపోవద్దని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసు కోవాలని ఆయన కోరారు. పూర్తి మద్దతు ధర పొందడానికి ప్రమాణాలకు అను గుణంగా ధాన్యం ని సిద్ధం చేసుకుని కొనుగోలు కేంద్రానికి తీసుకొని రావాలని సూచించారు. ఈ కార్య క్రమంలో మండల తహసిల్దార్ వెంకటేశ్వరరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తరుణ్, ఐ కెపి సెంటర్ల నిర్వాహకులు, సంబంధిత అధికారులు, రెవెన్యూ సిబ్బంది, మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, నాయకులు బండ సాగర్ రెడ్డి, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, రైతులు, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు చేస్తాం.. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి




# యోగా సాధనతోనే సంపూర్ణ ఆరోగ్యం

### ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ యోగా టీచర్ పల్లపు బుద్ధుడు





**చిట్యాల రూరల్, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** శారీరక, మానసిక ఆరోగ్యం యోగాతోనే సాధ్యమని, సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతీ దినం యోగా సాధన చేయాలని ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ యోగ టీచర్ పల్లపు బుద్ధుడు అన్నారు. చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలోని బీసీ బాలుర వసతి గృహంలో శనివారం యోగా టీచర్ పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో యోగాసనాలు, మెడిటేషన్ కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులతో సాధన చేయించారు. ఈ సందర్భంగా బుద్ధుడు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజూ యోగా సాధన చేయడం వల్ల శరీరం ఆరోగ్యవంతంగా, మనస్సు ప్రశాంతంగా మారుతుందని తెలిపారు. ధ్యానం ద్వారా ఏకాగ్రత పెరిగి చదువులో రాణించవచ్చని, పరీక్షల్లో ఒత్తిడిని తగ్గించుకోవటానికి, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవటానికి యోగ ఎంతో ఉపయుక్తం అని చెప్పారు. ప్రతి ఉదయం కనీసం 15 నిమిషాలు యోగాసనాలు, శ్వాసాభ్యాసాలకు కేటాయించాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ యోగ, ధ్యానాన్ని నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి పాల్గొని మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని, విద్యార్థులు చదువుతో పాటు యోగ సాధన చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని చెప్పారు. శ్రమ, నియమం, ఆత్మస్థైర్యం కలవారే ఏరంగంలోనైనా విజయాన్ని సాధిస్తారని పేర్కొన్నారు. అనంతరం కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించినందుకు గానూ ఆయనను బుద్ధుడు విద్యార్థులతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ కంభంపాటి ప్రసాద్, ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ వాలంటీర్స్ మేడబోయిన శ్రీనివాస్ యాదవ్, స్వామి, శివ, లక్ష్మణ్, రాము, విద్యార్థులు పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా దివ్య సుదర్శన హోమం



**నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 11** మండలంలోని ప్రసిద్ధ హరిహర క్షేత్రం గోపులపల్లి శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానంలో రోహిణి నక్షత్రం ను పురస్కరించుకొని దివ్య సుదర్శన హోమాన్ని అర్చకులు వేద మంత్రోచ్చా రణల మధ్య శనివారం నిర్వహించారు. ప్రతి నెల రోహిణి నక్షత్రం రోజున సుదర్శన హోమం పౌర్ణమి రోజున మాస కల్యాణం నిర్వహిస్తూ మరెన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలను చేపడుతున్నారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దేవి దంపతుల పర్యవేక్షణలో నిత్యం ఆధ్యాత్మిక కార్యక్రమాలతో భక్తులకు మానసిక ప్రశాంతతను కలిగేలా చేస్తున్నారు. హోమ క్రతుల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి వెంకట్ రెడ్డి, అర్చకులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాడపల్లి ఎస్ఐ, పిసి సస్పెన్షన్ పై హెచ్ఆర్సీ ఆదేశాలు అవాస్తవం

### వార్తాపత్రికల్లో అసత్య ప్రచారాలు ప్రచురిస్తే చట్టపరమైన చర్యలు

### నల్లగొండజిల్లాఎస్పీ శరత్ చంద్రపవార్

**నల్లగొండ, ప్రభాతవార్త, అక్టోబరు ll :** నల్లగొండ జిల్లా వాడపల్లి పోలీస్ ఎస్సై, కా ని స్టేబుల్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని జాతీయ మానవ హ క్కుల కమిషన్ ఆదేశించినదని పలు పేపర్లలో నల్లగొండ జిల్లా సంచి కలో ప్రచురితమైన కథనం పూర్తిగా అవాస్తవమని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ స్పష్టం చేశారు. శనివారం ఆయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. దామచర్ల మం డలం కొత్తపేట తండాకు చెందిన సాయి సిద్దు అనే యువకుడు ఇటీవల యూరియా కోసం ధర్నా చేయగా వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, కానిస్టేబుల్ విచక్షణారహితంగా కొట్టారని



ఆరోపిస్తూ జాతీ య మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేయగా ఈ ఫిర్యాదుకు స్పందించిన మానవ హక్కుల కమిషన్ ఎస్ఐ శ్రీ కాంత్ రెడ్డి, కానిస్టేబుల్ లను వెంటనే విధుల నుంచి తొలగించాలని జిల్లా ఎస్పీని ఆదేశించినట్లు వచ్చిన వార్త కథనంలో ఎలాంటి వాస్తవం లేదని జిల్లా ఎస్పీ తెలిపారు. మానవ హక్కుల కమిషన్ నుంచి నాలుగు వారాల్లో సమగ్ర విచార ణ చేసి నివేదిక సమర్పించమని ఆదే శాలు ఇవ్వడం జరిగింది. ఈ సం ద ర్భంగా వాస్తవ విషయాలు తెలుసు కోకుండా అసత్య ప్రచా రాలు వార్తా పత్రికల్లో ప్రచురిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటా మని తెలిపారు.

## బీసీ రిజర్వేషన్ల విషయములో రాజకీయ పార్టీలు చిత్తశుద్ధితో పని చేయాలి

**నల్లగొండ ప్రభాతవార్త అక్టోబరు 11 :**



బీసీ రిజర్వేషన్ల బిల్లుకు శాసన సభలోని అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇచ్చా యంటేనే ఆ బిల్లులకు రాష్ట్రములోని ప్రజలందరి మద్దతు ఉన్నట్లని ప్రజల అభిప్రాయాన్ని ఆమోదించే బాధ్యత గవర్నర్, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత వహించాలని తెలంగాణ జన సమితి నల్లగొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పన్నాల గోపాల్ రెడ్డి, గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ అన్నారు. శనివారం జిల్లా కార్యాలయంలో జరిగిన సబ్ కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడానికి కేంద్ర ప్రభుత్వం బిజెపి బాధ్యత వహించాలని అన్నారు. బీసీల రిజర్వేషన్ల విషయంలో రాజకీయ పార్టీలు తమ రాజకీయ లబ్ధి కోసం కాకుండా చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై సనాతన ధర్మాన్ని రక్షించాలంటూ మతోన్మాది బూటు విసరడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించినప్పటికీ వ్యాపారస్తులు ధరలు తగ్గించ కపోవడం వలన వ్యాపారులకే లబ్ధి చేకూర్చుంది ఏమైనా కార్లు బైకులకు మాత్రమే తగ్గించారని, కేంద్ర పర్యవేక్షణ చేసి నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించుటకు జిల్లా స్థాయిలో సదస్సు ఏర్పాటు చేసి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని ఈ సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో జేపీసీ నాయకులు తోట నర సింహాచారి, జిల్లా ఉపాధ్యక్షులు ఎల్ క్రాంతి కుమార్, కిరణ్ , జగన్నాథం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా, ప్రజాస్వామ్య యుతంగా డిసిసి అధ్యక్షుడి ఎంపిక

ఏఐసిసి మాజీ జనరల్ సెక్రటరీ బిశ్వరంజన్ మహంతి ..
పార్టీ విధేయుడికి, సమన్వయంతో పనిచేసే వారికే డిసిసిగా అవకాశం..
జిల్లా అబ్జర్వర్ సంపత్ కుమార్..
గుమ్మల మోహన్ రెడ్డికి అవకాశం కల్పించాలని తీర్మానించిన పార్టీ శ్రేణులు.. ..
డిసిసి కోసం పలువురు దరఖాస్తులు ..
గుమ్ములకు మద్దతుగా వినతి పత్రాలు అందజేసిన పార్టీ శ్రేణులు

**నల్లగొండ, ప్రభాతవార్త అక్టోబరు ll :** డిసిసి అధ్యక్షుని ఎంపిక పారదర్శకంగా, ప్రజాస్వామ్య యుతంగా నిర్వహించడం జరుగుతుందని ఏఐసీసీ మాజీ జనరల్ సెక్రటరీ విశ్వరంజన్ మహంతి అన్నారు. డిసిసి అధ్యక్షుడు ఎంపికకు సంబం ధించి శనివారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి క్యాంప్ కార్యా లయంలో అబ్జర్వర్ సంపత్ కుమార్, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా స్వామ్య యుతంగా, పార్టీ నాయకులు, కార్యకర్త మనోభావాలను, అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని డిసిసి అధ్యక్షుని నియామకం చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు. అందులో భాగంగానే మొట్ట మొదటగా నల్గొండ నియోజకవర్గంలో మొదటి సమావేశం నిర్వహించామని తెలిపారు. డిసిసి అధ్యక్షుడు నియామకం తర్వాత బ్లాక్,మండల, గ్రామస్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఎంపిక నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలో 10 రోజుల పాటు క్షేత్రస్థాయిలో పర్యటించి డిసిసి అధ్యక్షుడు నియామకానికి సంబంధించి అందరి అబి ప్రాయాలను తీసుకుంటామని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ దిశా నిర్దేశంతో పారదర్శకంగా డిసిసి అధ్యక్షుని ఎంపిక చేయడం స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆలోచన కనుగొనంగా పార్టీకి అంకితభావంతో పనిచేసే వారిని, అందరినీ సమన్వయంతో పార్టీని ముందుకు నడిపించే వ్యక్తిని ఎంపిక చేయడం జరుగు తుందని తెలిపారు. రాజకీయ సమీ కరణలను, అభిప్రాయా లను పరిగణలోకి తీసుకొని దరఖాస్తులను ఏఐసిసికి అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎఐసిసి సెక్రటరీ, జిల్లా అబ్జర్వర్ సంపత్ కుమార్ మాట్లాడుతూదేశ చరిత్రలో మొట్ట మొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య యుతంగా, పారదర్శకంగా డిసిసి అధ్యక్షులను ఎంపిక చేస్తుందని అన్నారు. సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో డీసీసీ అధ్యక్షుల ఎంపికకు సమావేశాలు నిర్వ హిస్తున్నామని తెలిపారు. పార్టీలో ఎవరైనా డిసిసి అధ్యక్షుని కోసం దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. డిసిసి అభ్యర్థి ఎంపికకు సంబంధించి పార్టీ శ్రేణులు వ్యక్తిగతంగా కానీ, సమిష్టిగా కానీ తమ అభిప్రాయాలను వెల్లడించవచ్చని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఇంట్లో కూర్చుని అభ్యర్థిని ఎంపిక చేస్తుందని ఎద్దేవ చేశారు. బిజెపిలో అమిత్ షా కనుసైగతో అభ్యర్థుల ఎంపిక జరుగుతుందన్నారు...కాంగ్రెస్ పార్టీలో మాత్రం పారదర్శకంగా డిసిసి నియామకం జరుగుతుందని పేర్కొన్నారు. ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ దిశా, నిర్దేశ ప్రకారం ప్రజాస్వామ్య యుతంగా, పార్టీ కార్యకర్తల అభిప్రాయం మేరకు డిసిసి అధ్యక్షుని ఎన్నిక చేయడం జరుగుతుందని చెప్పారు. ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన వ్యక్తికి, అందరినీ సమన్వయపరిచే వ్యక్తికి, అందరి అభిప్రాయాలను తీసుకొని డిసిసి అధ్యక్షుడిని ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. పార్టీలో కష్టపడి పని చేసిన వ్యక్తికి తప్పకుండా న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డికి ఇవ్వాలని నియోజకవర్గ పార్టీ కార్యకర్తలంతా ఏకగ్రీవంగా విశ్వ రంజన్ మహంతి, సంపత్ కుమార్ దృష్టికి తీసుకు వచ్చారు. ఏకగ్రీవంగా తీర్మానం చేస్తామని తెలిపారు. గుమ్ముల మోహన్ రెడ్డికి డిసిసి పదవి ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు, పలువురు పార్టీ నాయకుల తరఫున మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ లు వారికి దరఖాస్తులు అందజేశారు. వీరితో పాటు డిసిసి అధ్యక్ష పదవి కోసం పున్న కైలాస్ నేత, కొండేటి మల్లయ్య, దైద రవీందర్ దరఖాస్తులు అందజేశారు. కార్యక్రమంలో సేవాదళ్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, కాల్వ సుజాత, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, తిప్పర్తి, నల్లగొండ మాజీ జడ్పిటిసిలు పాశం రామ్ రెడ్డి,వంగూరి లక్ష్మయ్య, టిపిసిసి నాయకులు ఇంతియాజ్ హుస్సేన్,కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుప రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య, పున్నకైలాస నేత,మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ హాఫీజ్ ఖాన్, దైద రవీందర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ బొల్ల వెంకట్ రెడ్డి, దైద రవీందర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుబ్బ రూపా, పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్, పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజుతో పాటు మాజీ కౌన్సిలర్లు నియోజకవర్గంలోని వివిధ మండలాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ జడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు,యువజన కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## రాజాసింగ్ పై తక్షణ చర్యలు తీసుకోవాలి

### నల్లగొండ మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో డీఎస్పీకి వినతి



**నల్లగొండ, ప్రభాతవార్త అక్టోబరు ll :** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రవక్త మహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహివసల్లం పై మహారాష్ట్ర ఇండోర్ దసరా ఉత్సవాల్లో చేసిన అనుచిత వ్యాఖ్యలపై రాజాసింగ్ పై తక్షణ చర్యలు తీసుకోవాలని నల్లగొండ మిలాద్ కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు స్థానిక డీఎస్పీ శివరాం రెడ్డికి శనివారం కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజాసింగ్ వ్యాఖ్యలతో ముస్లింల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ఇప్పటికే పలు సార్లు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి జైలుకు వెళ్లినప్పటికీ మార్పు రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ, ఈసారి కూడా కఠిన చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మిలాద్ కమిటీ ప్రెసిడెంట్ అడ్వకేట్ మసీ ఉద్దీన్, సెక్రటరీ ఆబిద్, కాజా హౌస్ మోహియోద్దీన్, ఫసియుద్దిన్, జమాల్ ఖాద్రి, అహ్మద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ అయ్యప్ప స్వామి అనుగ్రహం పొందాలి

### బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ,అక్టోబర్ ll, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ అయ్యప్ప స్వామి అనుగ్రహం పొందాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం దేవరకొండ పట్టణ ములో అయ్యప్ప స్వామి సేవా సదన్ ప్రారంభోత్సవ కార్య క్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు రవీంద్ర కుమార్ ను సన్మానించారు. ఈ కార్య క్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, మకాం చంద్రమోళి, బొడ్డుపల్లి కృష్ణ, మాడం రాములు, నల్లగాసు సత్యనారాయణ, పగిడిమర్రి సతీష్, చేరుపల్లి జయలక్ష్మి మ్మ, జనీబాబ, వాజిద్ టీ, వడత్య బాలు, పాత్లవత్ లక్ష్మణ్, వడత్య గణేష్, రాజు, మణి, ఉన్నారు.

# జిల్లా కోర్టు నూతన భవన నిర్మాణానికి శంకుస్థాప

## న్యాయపరమైన కేసులలో ప్రత్యేక చొరవ చూపించాలి

### చీఫ్ జస్టిస్ ఆపరేశ్ కుమార్ సింగ్

*భువనగిరి రూరల్ అక్టోబర్ 11 ప్రభాతవార్త:*





యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్మించ తలపెట్టిన జిల్లా కోర్టు నూతన భవన నిర్మాణ శంకు స్థాపన కార్యక్రమానికి శనివారం తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కోర్టుల నూతన భవన శంకు స్థాపన, శిలా పలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశ ప్రాంగణం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. 81 కోట్లతో వ్యయంతో నిర్మిస్తున్న నూతన భవనాన్ని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు సత్వర న్యాయ సేవలు అందించాలని అన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో10+2 కోర్టు భవనాలు నిర్మించాలని తెలిపారు. ప్రజలు రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోని ప్రశాంత జీవనం కొనసాగించాలని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ ఉన్నత న్యాయస్థాన న్యాయమూర్తులు యాదాద్రి భువనగిరి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి కె. శరత్, ఉన్నత న్యాయస్థాన న్యాయమూర్తులు జస్టిస్ కె. లక్ష్మణ్, జస్టిస్ కె.సుజన, జస్టిస్ వి. రామకృష్ణ రెడ్డిలను యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయమూర్తి ఎ.జయరాజు, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి.ముక్తిదా, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి మాధవి లత, భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి ఉషశ్రీ, అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎన్. శ్యాంసుందర్, రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జి సబిత, భువనగిరి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి స్వాతి, చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి, ఆలేరు జూనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ యం.హనుమంతరావు , అదనపు కలెక్టర్ వీరారెడ్డి,భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి.వెంకటయ్య గౌడ్, కార్యదర్శి బొల్లేపల్లి కుమార్, జిల్లాలోని రామన్నపేట, చౌటుప్పల్ , ఆలేరు, భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు శాలువాలతో సన్మానించి మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాచకొండ సిపి సుధీర్ బాబు, డిసిపి అక్షాంశ్ యాదవ్, జిల్లా పోలీసు సిబ్బంది,సీనియర్ న్యాయవాదులు వంచ దామోదర్ రెడ్డి, గోరుపల్లి శ్రీనివాసరెడ్డి, నాగారం అంజయ్య, పులి మామిడి బాలకృష్ణారెడ్డి,గొట్టిపాముల బాబురావు, జూకంటి రవీందర్, గజ్జల రవీందర్ రెడ్డి, ఎంఏ రహీం, సిహెచ్ నరేంద్ర ప్రసాద్, శ్రీధర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబా పాఠశాలలో అవగాహన సదస్సు

*గుండాల, అక్టోబర్ 11 ప్రభాతవార్త:*

న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా శనివారం గుండాల మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కులు, బాల్య వివాహాల నిరోధం, వివాహ రిజిస్ట్రేషన్ చట్టం, పోక్సో చట్టం వంటి అంశాలపై విద్యార్థినులకు విశదీకరించారు.సమావేశంలో పాల్గొన్న ప్యారాలీగల్ వాలంటీర్లు కునగళ్ల మల్లేశం, ఎం.డి. మోలానా లు మాట్లాడుతూ విద్యార్థినులకు బాల్య హక్కులు, చట్టపరమైన రక్షణ, మహిళా సాధికారతపై అవగాహన కల్పించారు. బాల్య వివాహం ఒక నేరం మాత్రమే కాదు, అది బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై శాశ్వత ముద్ర వేస్తుందన్నారు.చట్టం ప్రతి బాలికను రక్షి స్తుందని,సమాజం కూడా చైతన్యవంతం కావాలని పేర్కొన్నారు.తదనంతరం విద్యార్థినులు స్వయంగా మాట్లాడి, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంలో విద్యార్థినులకు




"ప్రైజ్‌లు" (బహుమతులు) అందజేశారు.మొత్తం సుమారు 250 మంది విద్యార్థినులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాల సిబ్బంది, న్యాయ సేవాధికార ప్రతినిధులు, స్థానిక మహిళా సంఘ సభ్యులు పాల్గొని బాలికల హక్కులపై చైతన్యం కల్పించారు.

## వ్యభిచారగృహం పై పోలీసుల దాడి

*మిర్యాలగూడ. అక్టోబర్ 11 ప్రభాతవార్త :*

మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ లోని ఓ వ్యభిచార గృహంపై శనివారం వన్ టౌన్ పోలీసులు దాడి చేశారు. ఎస్సై సైదిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... రమావత్ విజయ, రమావత్ వినోద్ లు ఆర్గనైజర్లుగా ఇతర ప్రాంతాల నుంచి యువతులను రప్పించి వ్యభిచారగృహం నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు ఆకస్మిక దాడులు చేయగా, విటుడు మెఘవర్ ముఖేష్ విశాఖపట్టణానికి చెందిన ఓ యువతి వ్యభిచారం చేస్తూ దొరికినట్లు తెలిపారు. కాగా మరో వ్యభిచారగృహం పై దాడిలో మరి కొంత మంది విటులు పట్టుబడగా ఈ మేరకు నిర్వాహకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసు లు తెలిపారు. ఈ దాడుల్లో ఏఎస్ఐ పి. గోపమ్మ, కానిస్టేబుల్స్ సింధు, బి ప్రసాద్ పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ర్నారెడ్డి దామోదర్ రెడ్డి మరణంతీరని లోటు

*తుంగతుర్తి . అక్టోబర్ 11. ప్రభాతవార్త:*

రాంరెడ్డి దామోదర్ రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో మాజీ మంత్రి దామోదర్ రెడ్డి నివాసంలో ఆయన చిత్రపటానికి కమిషన్ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా ఉన్న ఒక గొప్ప నేత దామోదర్ రెడ్డి అని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. వారి వెంట కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, చెవిటి వెంకన్న యాదవ్,సునీల్ కుమార్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహించడం జరుగుతుంది.

*సూర్యాపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త:*

ఎంపిటిసి, జెడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా అమలులోకి వచ్చిన ఎన్నికల ప్రవర్తనా నియమావళిని రాష్ట్ర హై కోర్ట్ ఆదేశాలమేరకు రాష్ట్ర ఎన్నికల,సంఘం,నిలిపివేసినందున ఈనెల 13 సోమవారం న ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ఒక ప్రకటనలో తెలిపారు.అందువల్ల సమస్యల పరిష్కారం నిమిత్తంప్రజావాణిలో,దరఖాస్తులు సమర్పించదల్చుకున్న వారు సోమవారం వారి దరఖాస్తులను సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో సమర్పించవచ్చని ఆయన స్పష్టం చేశారు .జిల్లా ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## మృతుడి ఫైల్ ఫోటోచికిత్స పొందుతూ గీత కార్మికుడు మృతి

*తుంగతుర్తి . అక్టోబర్ 11.(ప్రభాత వార్త*

చికిత్స పొందుతూ గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన శనివారం మండల పరిధిలోని వెలుగుపల్లిలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపిన ప్రకారం మండల పరిధిలోని వెలుగు పల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు గూడ వెంకన్న( 48 )మే నెలలో ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి జారిపడి తీవ్ర గాయాలు అయ్యాయి. నాటి నుంచి మంచానికి పరిమితమై వివిధ ఆస్పత్రులలో చికిత్స కోసం సుమారుగా 10 లక్షల రూపాయల వరకు ఖర్చు చేశారు అయినా ఫలితం దక్కలేదు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతునికి భార్య ముగ్గురు కుమారులు ఉన్నారు.




## ప్రధాని మోడీ సందేశాన్ని వింటున్న మార్కెట్ పాలకవర్గం



*చౌటుప్పల్, అక్టోబర్ 11 , ప్రభాతవార్త*

ధన్య వ్యవసాయ పథకం, పప్పు ధాన్యాల స్వాలంబన మిషన్ పథకాలను ప్రధాని నరేంద్ర మోడీ శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించి మాట్లాడారు. ఈ పథకాల ప్రారంభం సందర్భంగా చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, సభ్యులు శ్రీకాంత్, చప్పిడి సంజీవరెడ్డి, మార్కెట్ కార్యదర్శి రవీందర్ రెడ్డి, రైతులు, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికలకు న్యాయపరమైన అంశాలపై అవగాహ

*భువనగిరి రూరల్ అక్టోబర్ 11 ప్రభాతవార్త:*



జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా శనివారం భువనగిరి మండలం బసవాపురం గ్రామంలో జిల్లా న్యాయ సేవ సంస్థ ప్యానల్ న్యాయవాది నాగేంద్రమ్మ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేంద్రమ్మ మాట్లాడుతూ వివిధ చట్టాలలో బాలికలకు గల హక్కులు, వారి సంరక్షణ, న్యాయ సహాయం అంశాలపై అవగాహన కల్పించగా , హెల్త్ కోచ్ న్యూట్రీషనిస్ట్ జెస్సీ రోజీ బాలికల పోషణ, ఆరోగ్యం అంశాలపై పి పి టి తో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమీనా, హెల్త్ కోచ్, న్యూట్రీషినిస్ట్ జెస్సి రోజి,పాఠశాల ఉపాధ్యాయులు, పి ఎల్ వి రాంబాయి,విద్యార్థినిలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

*భువనగిరి రూరల్ అక్టోబర్ 11 ప్రభాతవార్త*

:భువనగిరి పట్టణ కేంద్రంలోని హనుమాన్ వాడకు చెందిన పీసీసీ డెలిగేట్,మాజీ కౌన్సిలర్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ కూతురు విగ్నిక సహస్లల వివాహం నిధి కన్వెన్షన్ హాల్లో అంగరంగ వైభవంగా జరిగినది.ఈ వివాహానికి స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు



# బీసీ రిజర్వేషన్ల సాధనకు ఐక్య ఉద్యమాలు చేపట్టాలి

*మిర్యాలగూడ. అక్టోబర్ 11 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో 42శాతం బీసీ రిజర్వేషన్ల సాధనకు అన్ని బీసీ కులాలు సమన్వయంతో ఐక్య ఉద్యమాలు చేపట్టాలనిబీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ పిలుపునిచ్చారు. శనివారం మిర్యాలగూడలో నిర్వహించిన బీసీ యువజన సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలను రాజకీయంగా అణచివేసే కుట్రలో భాగంగానే అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్లకు పూర్తి మద్దతు ఇవ్వడం లేదన్నారు. బీసీలకు జరుగుతున్న అన్యాయం పై ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా స్పందించక పోవడం శోచనీయమన్నారు. అగ్రవర్ణాలకు ఈబీసీ రిజర్వేషన్ల అమల్లో ఏకాభిప్రాయం వ్యక్తం చేసిన రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్ల అమల్లో వివక్ష చూపుతున్నాయని, చివరికి న్యాయస్థానాలు సైతం రిజర్వేషన్లు వ్యతిరేకించడం బాధాకరం అన్నారు. అగ్రవర్ణాల నాయకులు చేస్తున్న కుట్రలు ఎదురించేందుకు బీసీ నాయకులు ప్రజా ప్రతి నిధులు కార్యోన్ముఖులు కావాలని, కులాలకు అతీతంగా బీసీలు ఐక్యమై



రాజ్యాంగబద్ధంగా బీసీలకు దక్కాల్సి న వాటా కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జక్కా నాగేశ్వరరావు, సురేష్ యాదవ్, పట్టేటి రమేష్, సతీష్, రాజశేఖర్, వెంకట్, పురుషోత్తం, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించినప్పుడే దేశాభివృద్ధి

*మిర్యాలగూడ అక్టోబర్ 11 ప్రభాతవార్త*

స్త్రీలు అని రంగాల్లో సాధికారిక సాధించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని విద్యావికాస వేదిక కన్వీనర్ కస్తూరి ప్రభాకర్ అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ లోని బాలికల గురుకుల పాఠశాలలో బాలిక దినోత్సవం సందర్భంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే బాలికల విద్య కోసం ఎనలేని కృషి చేయడం జరిగిందని, మొట్టమొదట ఈ దేశంలో బాలికల పాఠశాల స్థాపించిన ఘనత వారికే దక్కుతుందన్నారు. విద్యార్థినిలు నేటి సమాజ పరిస్థితులను అర్థం చేసుకొని ధైర్యంగా ముందుకు సాగాలని,చిన్నచిన్న విషయాలకే కృంగిపోకూడదని అన్నారు. జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్ మ్యాజిక్ ద్వారా సైన్స్ పట్ల అవగాహన కల్పించారు. యువశక్తి సంస్థ చైర్మన్ దారం మల్లేష్ యాదవ్



సామాజిక గీతాలను ఆలపించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కాశీమల్ల ఉమాదేవి ఉపాధ్యాయని బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయ ఉత్పాదకతను పెంచడమే పి ఎం ధన ధాన్య కృషి యోజన లక్ష్యం

*మిర్యాలగూడ. ప్రభాతవార్త:*

వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఆరు ఆర్థిక సంవత్సరాల కాల పరిమితికి నిర్దేశించిన ప్రధానమంత్రి ధనధాన్య కృషి యోజన పథకం ( పి.ఎం.డి.డి కేవై) వ్యవసాయ ఉత్పాదకతను పెంచడమే లక్ష్యంగా పనిచేస్తుందని వ్యవసాయ అధికారులు తెలిపారు. శనివారం దేశవ్యాప్తంగా వంద జిల్లాల్లోని కృషి విజ్ఞాన కేంద్రాల్లో నూతనంగా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన పథకం 2025 2031 ఆర్థిక సంవత్సరాలకు గాను ఆస్పిరేషనల్ అగ్రికల్చరల్ డిస్ట్రిక్ట్ లను అభివృద్ధి చేయడంలో భాగంగా



రాష్ట్రంలోని ఖమ్మం, సూర్యాపేట,నల్గొండ జిల్లాలోని రైతులకు, ఎరువుల డీలర్లకు పథకం యొక్క ప్రధాన ఉద్దేశాన్ని వివరించేందుకు ప్రత్యక్ష ప్రసారం ద్వారా టెలికాస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ మేనేజర్ ఎస్ కురుపయ్య, మిర్యాలగూడ ఏ డి ఏ ధీరావత్ సైదా నాయక్, ఏఈఓ షఫీ, వివిధ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్బీఐ ఆఫీసర్స్ ఐక్యతతో పని చేయాలి

**ఎస్బీఐ హైదరాబాద్ సర్కిల్ సీజీఎం ఎస్.రాధాకృష్ణన్**

*సూర్యాపేట టౌన్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:*

భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొని ఎస్బిఐ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని ఎస్బిఐ హైదరాబాద్ సర్కిల్ సీజీఎం ఎస్.రాధాకృష్ణన్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బాలాజీ కన్వెన్షన్ హాల్ లో జరిగిన ఎస్బిఐ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ సర్కిల్ నల్గొండ మాడ్యూల్ రీజినల్ కాన్ఫరెన్స్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఆఫీసర్స్ అందరూ ఐక్యతతో పని చేసి బ్యాంక్ అభివృద్ధితో పాటు కస్టమర్లకు విలువైన సేవలు అందించాలని అన్నారు.ఆఫీసర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.బ్యాంక్ నిబంధనలకు లోబడి విధులు నిర్వహిస్తూ ఆర్థిక లావాదేవీలు, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆఫీసర్స్, మేనేజ్మెంట్ మధ్య సత్సంబంధాలు, పని విధానం,బెనిఫిట్స్ , స్కిల్స్ డెవలప్మెంట్ గురించి వివరించారు.ఎస్బిఐఓఏ హైదరాబాద్ సర్కిల్ జనరల్ సెక్రటరీ, ప్రెసిడెంట్ లు ఆంజనేయ ప్రసాద్, హట్కర్ శంకర్ మాట్లాడుతూ ఆఫీసర్లకు ఏ సమస్య వచ్చిన యూనియన్ తరపున అండగా ఉంటామని తెలిపారు.ఆఫీసర్లందరూ ఐక్యతతో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ హైదరాబాద్ సర్కిల్ జిఎం సతీష్ కుమార్, డీజీఎం అండ్ సిడిఓ పంకజ్ ప్రియదర్శి, డీజిఎం ఏవో నల్లగొండ బినోద్ కుమార్ సిన్హా, రీజనల్ మేనేజర్లు బోండా అనిల్ కుమార్, బి.రాజశేఖర్, కట్ట శివకృష్ణ బాబు, కార్యక్రమ నిర్వాహకులు నల్గొండ ఏవో డీజీఎస్ శ్రామిక్, రీజనల్ సెక్రటరీలు,యూనియన్ నాయకులు,ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ వార్త



## తల్లిపాల వినియోగం పై అవగాహన కల్పించాలి

**సూపర్వైజర్ నసీమా బేగం**

*మిర్యాలగూడ. అక్టోబర్ 11 ప్రభాతవార్త:*



శిశు వు మానసిక,శారీరక ఎదుగుదలకు దోహదపడే తల్లిపాల వినియోగంపై అవగాహన కల్పించాలని అంగన్వాడీ సూపర్వైజర్ మహమ్మద్ నజీమా బేగం అన్నారు. పోషన్ మాసోత్సాల్లో భాగంగా శనివారం పట్టణంలోని గాంధీనగర్ సెక్టార్ పరిధిలో సిడిపిఓ రేఖల మమత ఆదేశాలతో అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలకు నిర్వహించిన అవగాహన సమావేశంలో మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత తో పాటు ప్లాస్టిక్ నిషేధం, వ్యర్థాలపై అవగాహన కల్పించారు. తల్లిపాల వినియోగంపై సమీప ఆరోగ్య ఉప కేంద్రాలను సందర్శించి గర్భిణీ స్త్రీలు గృహ సందర్శన చేసి వారి ఇంట్లో ఉన్న పురుషులు ఇలాంటి సహకారం అందించాలనే దానిపై అవగాహన కల్పించారు. శుద్ధమైన జలాలని సేవించాలని, పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత నాణ్యమైన తాజా వంటకాలని భుజించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఎల్లమ్మ, భారతి, వాణి, సైద మ్మ, ఏఎన్ఎం మాధవి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం బీసీ రిజర్వేషన్లను పకడ్బందీగా అమలు చేయాలి



**: ఎం సి పి ఐ( యు)**

*మిర్యాలగూడ. అక్టోబర్ 11 ప్రభాతవార్త:*

జనాభా ప్రాతిపదికన సామాజికంగా వెనుకబడిన బీసీ వర్గాలకు రాజకీయ అధికారం కల్పించేందుకు ఉద్దేశించిన 42 శాతం రిజర్వేషన్లను చిత్తశుద్ధితో పకడ్బందీగా ప్రభుత్వం అమలు చేయాలని ఎం సి పి ఐ (యు ) రాష్ట్ర కమిటీ సభ్యులు పోతుగంటి కాశి అన్నారు. శనివారం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పార్టీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కమిటీ పట్టణంలోని జ్యోతిబాపూలే విగ్రహానికి వినతి పత్రం అందజేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ పద్ధతిలో ప్రామాణికంగా కులగనుల సర్వే చేపట్టి నిర్దేశించిన గణాంకాల ప్రకారం రూపొందించిన 42 శాతం రిజర్వేషన్లను అమలుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వ జీవో నెంబర్ 9 పై రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం స్టే విధించడం బీసీలను అవమానించడం, మోసం చేయడమేనన్నారు. బహుజనుల రాజ్యాధికారం కొరకు ప్రవేశపెట్టిన 42 శాతం రిజర్వేషన్లను అమలుపరిచే దిశలో పార్టీ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వస్కు ల భరత్, కిరణ్, చక్రి, మధు, నరేష్ తదితరులున్నారు.

## విద్యుత్ స్తంభాన్ని తొలగించకుండానే రహదారి నిర్మాణం

నేరేడుచర్ల అక్టోబర్ 11 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో జాన్ పహాడ్ రోడ్డు నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రహదారి లో ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించకుండానే సిసి రోడ్డు నిర్మాణాన్ని చేపట్టారు, టి యు ఎఫ్ ఐ డి సి నిధులనుండి10 కోట్ల రూపాయలు మంజూరు కాగా వీటిలో నుండి 52 లక్షల రూపాయలతో స్థానిక జాన్ పహాడ్ రోడ్డు నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు, ఈ రహదారిలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించకుండానే నిర్మాణం పనులు చేపడుతుండడంతో స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు, రహదారి నిర్మాణానికి ముందే విద్యుత్ స్తంభం తొలగిస్తే తర్వాత సిసి రోడ్డు దెబ్బతినకుండా ఉంటుందని నిర్మాణ పనులు పూర్తికాకముందే విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని కోరుతున్నాను, వాహన చోదకులు గమనించకుండా వేగంగా ప్రయాణించినట్లయితే విద్యుత్ స్తంభానికి తగిలి ప్రమాదం సంభవించే అవకాశం ఉంది, మున్సిపాలిటీ అధికారులు విద్యుత్ శాఖ అధికారులు గమనించి విద్యుత్ స్తంభాన్ని తొలగించిన తర్వాతనే మిగిలిన రహదారి పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు

## జాన్ పాడ్ అటవి ప్రాంతంలో పులి సంచారం

### పులి, సింహం గుర్తులు కావని నిర్ధారించిన అటవీశాఖ సిబ్బంది

### ప్రజలు ఆందోళన చెందవద్దు





పాలకవీడు అక్టోబరు11 ప్రభాతవార్త

పాలకవీడు మండలంలోని జాన్ పహాడ్ పరిదిలోని,సైదులునామా రిజర్వు ఫారెస్టులో పులి సంచరిస్తుందంటూ మండల ప్రజలు శనివారం తీవ్ర భయాందోలనకు గురయ్యారు, ఈ విషయంపై అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించగా , అధికారులు సైదులునామా రిజర్వు ఫారెస్టులో పలు అనుమానిత ప్రదేశాలలో తనీఖీలు చేసి జంతువుల పాదముద్రలను గుర్తించారు. గుర్తి ంచిన జంతువుల పాదముద్రలు పులి, సింహం కావని నిర్ధారించారు. పులి లేక సింహం పాదముద్రలు 8 నుండి 10 సెంటీమీటర్ల పొడవు, 5 సెంటీమీటర్ల వెడల్పు వరకు ఉంటాయని తెలిపారు. ఈ సైదులునామా రిజర్వు ఫారెస్టులో గుర్తించిన జంతు పాదముద్రలు 3 సెంటీమీటర్లలోపే ఉన్నాయని అన్నారు. ఇవి కచ్చితంగా పులి, సిం హం పాదముద్రలు కావని, తోడేలుగాని, అడవి కుక్కవిగాని, నక్కవిగాని ఆయువుండొచ్చని నిర్ధారించారు. మం డలంలోని ఫారెస్టులో పులి సంచరిస్తుందనేది ఆపోహ మాత్రమేనని మండల ప్రజలు భయపడాల్సి న అవసరం లేదని మండల ఫారెస్ట్ అదికారులు తెలిపారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పదవికి పగడాల లచ్చిరెడ్డి దరఖాస్తు

తల్లాడ, అక్టోబర్ 11, ప్రభాతవార్త

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష (డీసీసీ) బాధ్యతలను తనకు అప్పగించాలని ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని రంగం బంజర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పగడాల లచ్చిరెడ్డి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు శనివారం ఖమ్మంకు వచ్చిన అ ఖిలభారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసిసి) పరిశీలకులు మహేంద్ర న్ కు ఆయన దరఖాస్తు పత్రం అందించారు. గత 25ఏళ్లకు పైగా కాంగ్రెస్ పార్టీకి జిల్లాలో సేవలందించానని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల మాజీ అధ్యక్షులుగా పనిచేయడంతో పాటు వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా విధులు నిర్వహించినట్లు వెల్లడించారు. అనేకమంది ముఖ్య నాయకులతో అనుచరుడుగా ఉంటూ తల్లాడ మండలంలో పార్టీ బలోపేతమే లక్ష ్యంగా విధులు నిర్వహించారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తనకు ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, జిల్లా కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులుగా తనకు బాధ్యతలు ఇవ్వాలని ఈ మేరకు పరిశీలకులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని ఏఐసీసీ పెద్దల దృష్టికి తీసుకెళ్తానని పరిశీలకులు చెప్పినట్లు లచ్చిరెడ్డి తెలిపారు.

## ఇంపాక్ట్ నారి సెల్ శిక్షణ సర్టిఫికెట్ అందుకున్న శ్రీలత



నేరేడుచర్ల అక్టోబర్ 11 ప్రభాతవార్త

నాయకత్వ లక్షణాలు, నైపుణ్య లక్షణాల పెంపొందించుకోవడానికి శిక్షణ పూర్తి చేసుకున్న నా రిసెల్ రీజినల్ డైరెక్టర్ వీరవల్లి శ్రీలత శనివారంహైదరాబాద్ లకిడికపూల్ ఐసిఐ కార్యాలయంలో సర్టిఫికెట్ అందుకున్నారు,ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ నారీ సెల్ ఆధ్వర్యంలో రీజినల్ డైరెక్టర్ ల అందరికీ నాయకత్వ లక్షణాలు నైపుణ్య శిక్షణాలకు సంబంధించిన కార్యక్రమాన్ని నిర్వహించారు, మహిళల జీవిత అభ్యున్నతికి ఏ విధంగా సహాయపడవచ్చు ఏ విధంగా అడ్డంకులు తొలగించుకుంటూ తమ జీవితంలో ముందుకు వెళ్ళవచ్చు తాము నేర్చుకుంటూ పదిమందికి ఎలా నేర్పించాలి అనే విషయాలపై శిక్షణ ఇవ్వగా శిక్షణపూర్తిచేసిన వారికి సర్టిఫికెట్స్ అందజేయడంలో భాగంగా నేరడుచర్లకు చెందిన నా రీసెల్ రీజనల్ డైరెక్టర్ వీరవల్లి శ్రీలతకు కూడా అందజేశారు ఈ కార్యక్రమంలో ఇన్పాక్ట్ నేషనల్ ప్రెసిడెంట్ మాధవి మేడం, ఇంపాక్ట్ నా రీసెల్ డైరెక్టర్ తబిత, ఇంపాక్ట్ నేషనల్ ట్రైనింగ్ డైరెక్టర్ మమత రీజనల్ డైరెక్టర్స్ జగదీశ్వరి, సునీత, నవనీత, స్నేహ, శ్వేత, ఆపేక్ష, సుభాషిని, పుష్పలత, కోమల, రత్నమాల, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలి

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 11, ప్రభాతవార్త :




మున్సి పల్ కార్మికులు సమస్యల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాల్సి న అవసరం ఉందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను అన్నారు. హుజూర్నగర్ పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో మున్సి పాలిటీ కార్మికుల మూడో పట్టణ మహాసభ శీను అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిఐటియు జిల్లా ఉపాధ్య క్షులు శీలం శీను మాట్లాడు తూ రాష్ట్రంలో మున్సి పాలిటీ కార్మికులు చాలీసాలని జీతాలతో కుటుంబాలు గడవక అనేక ఆర్థిక సమస్యలతో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన 11 సంవత్స రాల కాలంలో మున్సి పాలిటీ కార్మికులు సమస్యలను పరిష్కారం చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందా రన్నారు. మున్సి పాలిటీ కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేయడం చేశారు మున్సి పాలిటీ కార్మికులు సమస్యల సాధనకు పెద్ద ఎత్తున ఐక్య పోరాటాలు నిర్వహించాలని అన్నారు. మున్సి పాలిటీ కార్మికులకు ఈఎస్ఐ. పిఎఫ్. బోనస్ .సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో నూతన పట్టణ కమిటీ 11 మందితో ఎన్నిక చేశారు.పట్టణ మున్సి పాలిటీ వర్కర్స్ యూనియన్ గౌరవా ధ్యక్షులు ఈ. శ్రీను, ప్రధాన కార్యదర్శిగా శీలం కార్యదర్శిగా శీను, అధ్యక్షులు మెరిగ దుర్గా రావు సభ్యులుగా కుమారి, సైదులు, వీరబాబు, సైదులు. దేవకర్ణ. నరసింహా రావు. సైద మ్మ,గోవిందమ్మ, కే శీను. మాతం గి రేణుక, వెంకట రమణ. సోమ పంగు చంద్రకళ, జి వీర బాబు, శ్రీనివాసరావు తదిత రులను ఎన్నుకున్నారు




## వైభవంగా శ్రీవిష్ణు సహస్ర నామ పారాయణములు



మేళ్ళచెర్వు అక్టోబర్ 11ప్రభాత వా

స్థానిక శ్రీ గోదా భూనీల సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలోప్రియానగర్లో వేంచేసియున్న శ్రీ కృష్ణ ఆలయంలో శనివారం శ్రీవిష్ణు సహస్ర నామ పారాయణములు పాల అభిషేకములు, కుంకుమార్చనలు, మంగళ హారతులు పల్లకి సేవలు దైవనామ స్మరణ భజనలు గుడి సేవలు విశేష అర్చనలు ఆరాధనలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణ మూర్తి శర్మ శివ విష్ణు వర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ, యాతవాకిళ్ళ భాను కిరణ్ శర్మ, సుదర్శనం ప్రసాద చార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాద చార్యులు, చెట్లూరి వాసుదేవా చార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజీ వెంకట నారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్ కుమార చార్యుల అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బి.సి. రిజర్వేషన్లను అమలు చేయాలి



మేళ్ళచెర్వు అక్టోబర్ 11ప్రభాత వా

ఈనెల 14న నిర్వహించే రాష్ట్ర బందును జయప్రదం చేయాలని బీసీ మహిళా అధ్యక్షురాలు ఆలేటి నవ్య కోరారు, శనివారం మేళ్ళచెర్వులో జరిగిన బి.సి. మహిళా సంఘం సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బి.సి.లకు42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని కొరారు. హైకొర్టు స్టేకు నిరసనగా రాష్ట్ర బి.సి. సంఘాల పిలుపు మేరకు ఈ నెల 14వ తేదిన రాష్ట్రబంద్ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో లంకెమళ్ళ సీతమ్మ, కామేశ్వరమ్మ, గోపిశెట్టి లక్ష ్మమ్మ, వేముల అన్నమ్మ, పసుపులేటి లక్షీ ్మ, కొలగాని శివతో పాటు అదిఖ సంఖ్యలో మహిళా సభ్యులు పాల్గొన్నారు

## బీసీ రిజర్వేషన్లు అమలుకు అడ్డంకి సరికాదు

హుజూర్నగర్, అక్టోబర్ 11:

తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలును కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం అడ్డుకో వడం రాష్ట్ర అట్టడుగు వర్గాల మనోభావాలను దెబ్బతీసే చర్య అని సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ తెలిపారు. శనివారం హుజూర్ నగర్ లోని శిల్పకళా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాల యంలో జరిగిన మార్బుల్ వర్క ర్స్ యూని యన్ 2 వ మహా స భలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో సుమారు 62 శాతం బీసీలు ఉన్నప్పటికీ వారికి సంక్షే మం అందించడంలో పట్టించు కోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. దామాషా ప్రకారం తక్కువ ఉన్నత ఓసీ వర్గాలకు బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కొమ్ము కాస్తున్నాయని విమర్శించారు. ఈ పార్టీలకు బీసీ లు, బలహీన వర్గాలు గుణపాఠం చెప్పే పరిస్థితి తొందరలోనే ఉంద న్నారు. అనంతరం మార్బుల్ వర్కర్స్ యూనియన్ కొత్త కమి టీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు గుండు వెంకన్న వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల వీర బాబు ప్రధాన కార్యదర్శి ధారా శ్యామ్, కోశాధికారిగా కత్తి అంజ




య్యలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో పట్టణ ప్రధాన కా ర్యదర్శి కొమర రాజు, మహిళా కన్వీనర్ ములకలపల్లి పద్మ, దొంతగాని లింగయ్య, కొండ ఎల్లయ్య, గుండెపంగు సతీష్, బాల సైదులు, వెంకన్న, నాగ రాజు, ఖలీల్, సైదులు తదిత రులు పాల్గొ న్నారు.

# యాదగిరీషుని సేవలో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్

**హైకోర్టు జస్టిస్ లతో కలిసి ప్రత్యేక పూజలు చేసిన సిజె అపరేష్ కుమార్ సింగ్**

**యాదగిరిగుట్ట,అక్టోబర్ 11,ప్రభాతవార్త:**







యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని శనివారం ఉదయం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు చీఫ్‌జస్టిస్ ఆపరేషన్ కుమార్‌సింగ్ హైకోర్టు జస్టిస్ లతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 10:25 నిమిషములకు కొండపైకి ప్రత్యేక వాహనంలో వచ్చి అతిథిగ్రహంలో సాంప్రదాయ దుస్తులను ధరించి న తర్వాత,ఆవరణలో పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు, అనంతరం 10:45 గంటలకు దేవస్థానం బ్యాటరీ వెహికల్ లో ప్రయాణించి తూర్పు రాజగోపురం వద్దకు చేరుకున్నారు.స్వర్ణ గోపుర దర్శనంచేసుకొని ఆలయంలోనికి ప్రవేశించారు.ప్రధానఅర్చకులు కాందూరి వెంకటాచార్యులు సిజేకు పరివేష్టితం సమర్పించారు. పూర్ణ కుంభంతో స్వాగతం పలుకుతూ మంత్రోచ్చారణలు అర్చక బృందం చేయగా ప్రధాన అర్చకులు కాండూరు వెంకటాచార్యులు, బట్టర్ సురేందర్ చార్యులు క్షేత్రపాలక ఆంజనేయ స్వామి వారి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు నామ తిలకాన్ని,చందనం బొట్టును సీజే నుదుట పెట్టారు.ఈ సందర్భంగా అర్చకులు మంత్రాలతో స్వాగతంపలకగా,ధ్వజస్తంభ దర్శనం అనంతరం గర్భాలయంలోకి ప్రవేశించారు. ప్రధానాయాలయంలోని గర్భాలయంలో స్వయంభులకు ప్రత్యేక పూజలు చేశారు.అష్టోత్తర, సువర్ణ పుష్పార్చన పూజలను అర్చకస్వాములు మంగవెల్లి సాందీపని, అరుణ్ కుమార్ చార్యులు నిర్వహించి పూలమాల శ్రీస్వామివారి శేషవస్త్రాలతో సిజే పరమేష్ కుమార్‌సింగ్,హైకోర్టు జస్టిస్ బృందంలను సత్కరించారు.అండాల్ అమ్మవారి దర్శనం, చేసుకున్న తర్వాత ఆలయ ముఖమండపంలో ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు, బట్టర్ సురేంద్ర చార్యులు ఇతర అర్చక బృందం వేద,దివ్య ప్రబంధ ఆశీర్వచనములు చేసి అభిషేక లడ్డు ప్రసాదం అందజేశారు. ఆలయ ఈవో రవి నాయక్ శ్రీస్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఆలయ అధికారులు జూసెట్టి కృష్ణ, రఘు,రాజన్ బాబు ఇతర అధికారులు వెంట ఉన్నారు. పశ్చిమ రాజగోపురము గుండా 11:10 గంటలకు బయటకు వచ్చి ప్రత్యేక బ్యాటరీ వాహనంలో తిరిగి అతిథి గృహంలోకి చీఫ్ జస్టిస్ వెళ్లిపోయారు.అనంతరం అతిథి గృహంలో ప్రత్యేక స్క్రీన్ తో వర్చువల్ ద్వారా మంచిర్యాల జిల్లా నరసాపురం జిల్లా కోర్టు నూతన భవన సముదాయానికి శంకుస్థాపన చేశారు.సిజే తోపాటు హైకోర్టు జడ్జిలు జస్టిస్ కే.లక్ష్మణ్, కే. శరత్,కే. సులోచన, కె. రామకృష్ణారెడ్డి ఇతర హైకోర్టు జడ్జిలు జిల్లా కలెక్టర్ హనుమంతరావు పలువురు జడ్జిలు వెంట ఉన్నారు.ఆలయ అధికారులు ప్రత్యేక బందోబస్తు తగు ఏర్పాటు చేశారు. కొండపైన సిఐ శేషగిరిరావు ఆధ్వర్యంలో పోలీసులు,ట్రాఫిక్ పోలీసు బృందం ప్రత్యేక అందోబస్తు నిర్వహించారు.యాదగిరిగుట్ట ఏసీపి ఆధ్వర్యంలో కొండకింద కొండపైన ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.సీజే దర్శనం సందర్భంగా సుమారు గంటసేపు భక్తులకు దర్శనాలను నిలిపివేశారు.ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు,ఆలయ ఈవో రవి నాయక్ పూల మొక్కను సి.జే. కు అందజేసి స్వాగతం పలికారు. ఆలయ నిర్వహణ,పూజా కార్యక్రమాలు ఇతర విషయాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ దేవస్థానం ప్రత్యేక రిజిస్టర్ లో సీజే సంతకం చేశారు.




## శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి సేవలో టీజీపీఎస్సీ చైర్మన్

**యాదగిరిగుట్ట,అక్టోబర్ 11, ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని శనివారం ఐఏఎస్ అధికారి టిజిపిఎస్సి చైర్మన్ బుర్ర వెంకటేశం కుటుంబసభ్యులతో కలసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా సాంప్రదాయ దుస్తులతో ప్రధానాలయంలోకి వచ్చిన దంపతులను ఆలయ అర్చకులు అధికారులు ఆలయం మర్యాదలతో స్వాగతం పలికారు.స్వయంభుల దర్శనం,ప్రత్యేక పూజలు అనంతరం ఆలయముఖ మంటపంలో బుర్ర వెంకటేశం దంపతులకు అర్చకులు వేదఆశీర్వచనం చేశారు.ఆలయ అధికారులు అభిషేక లడ్డుప్రసాదం అందజేసి,స్వామివారి ఫోటోను అందించారు.

## విక్రయానికి నర్సన్న నాణాలు

**యాదగిరిగుట్ట,అక్టోబర్ 11 ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి క్షేత్రంలో వెండి, బంగారు నాణాలు విక్రయానికి భక్తులకు అందుబాటులో ఉన్నాయి.అందులో భాగంగా వెండినాణాము 5 గ్రాములు రూ.1,000,బంగారు నాణాము 3 గ్రాములు రూ.38,000 గా ప్రస్తుతం నిర్ణయించారు. ప్రస్తుత పరిస్థితుల్లో బంగారం రోజురోజుకు పెరుగుతున్న ధర కారణంగా బంగారం యొక్క ధర బట్టి నాణాని దేవస్థానం వారు నిర్ణయిస్తారు. కాగా వెండి నాణాని మాత్రం అధే విధంగా కొనసాగిస్తున్నారు.ఇట్టి నాణాలు నగదు ద్వారానే విక్రయిస్తున్నారు.నాణాము యొక్క విశిష్టత ఆలయ అధికారులు వివరించారు. నర్సింహస్వామి వారి చిహ్నాం తో భక్తులు ఎక్కువ సంఖ్యలో కొనుగోలు చేసి ఇంట్లో దేవుని గదిలో పెట్టుకుని పూజలు చేసుకుంటున్నారని తెలిపారు.ఆ నాణాన్ని కొందరు లాకెట్ గా ధరిస్తున్నారు. నాణాన్ని అందుబాటులో ఉంచిన దేవస్థానం వారికి భక్తులు కృతజ్ఞతలు చెబుతున్నారు.తిరుపతి తరహాలో తెలంగాణ తిరుపతిగా పిల్లవబడుతున్న యాదగిరిగుట్టలో కూడా విక్రయించడం భక్తులకు సంతోషకరంగా వుంది.

## శ్రీ లక్ష్మీ నృసింహుని ఆదాయము రూ.36,59,010

**యాదగిరిగుట్ట అక్టోబర్ 11 ప్రభాతవార్త :**

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవస్థానం రోజు వారి ఆదాయంలో బాగంగా శనివారం ఆదాయం రూ, 36,59,010 వచ్చింది. కల్యాణకట్ట రూ,63,000,ప్రధాన బుకింగ్.రూ,1,23,450,కైంకర్యాలు. రూ,3,800,సుప్రభాతం.రూ,6,500,బ్రేక్‌దర్శనం.రూ,1,63,500,శ్రీ సత్యనారాయణ వ్రతాలు రూ,1,04,000,వాహనపూజలు.రూ,13,500, వి.ఐ.పి దర్శనం 150.రూ,2,70,000,ప్రచారశాఖ.రూ,15,000, పాతగుట్ట.రూ,57,960,కొండపైకి వాహనప్రవేశం.రూ,3,47,500, యాదఋషి నిలయం.రూ,92,603,సువర్ణపుష్ప అర్చన.రూ, 22,548, శివాలయం.రూ,5,300,శాశ్వత పూజలు.రూ, 15,000,ప్రసాద విక్రయం. రూ,8,86,130,లాకర్స్ .రూ,360,అన్నప్రసాదం.రూ,7,949,లీజస్. రూ, 14,74,860ఈ మేరకు దేవస్థానం ఒక ప్రకటన లో తెలిపింది.

## హైకోర్టు స్టే విధించడంలో బీసీ లకు తీరని అన్యాయం

**మోటకొండూర్ ,అక్టోబర్ 11, ప్రభాతవార్త:**



మోటకొండూర్ స్థానిక సంస్థల ఎన్నికలలో హైకోర్టు స్టే విధించడం లో బీసీ లకు తీరని అన్యాయం జరిగిందని బీసీల హక్కుల సాధన సమితి మండల అధ్యక్షులు ఆలేటి బాలరాజు అన్నారు. మండల కేంద్రంలోని శేషయ్య నగర్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో స్థానిక ఎన్నికల ను తాత్కాలికంగా హైకోర్టు స్టే ఇవ్వడం బాధాకరం రాష్ట్రంలో రెండు కోట్ల మంది బీసీలు ఆత్మగౌరవం రాజకీయ రిజర్వేషన్ల వాటా కోసం ఐక్యత పోరాటం చేయాలని హైకోర్టు స్టే విధించడంలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని. బీసీలు ఉద్యమానికి ఒక రూపం వచ్చే సమయం ఆసన్నమైందని బీసీ రిజర్వేషన్ పెంచిన ప్రతిసారి రిజర్వేషన్ను వ్యతిరేకులు కోర్టు ద్వారా అడ్డుకుంటున్నారు. కోర్టులు కూడా బీసీలకు న్యాయం చేయడం లేదని విమర్శించారు. హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రివ్యూ కోరాలని అన్నారు బీసీ రిజర్వేషన్ జీవో పై హైకోర్టు స్టే ఇవ్వడం నోటికాడి ముద్ద ఎత్తకొట్టడమే అని అన్నారు బీసీలను రాష్ట్రంలో ఒక వేదికై మన 42 రిజర్వేషన్ సాధనకై ఉద్యమిద్దమని అన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం, బీసీ హక్కుల సాధన సమితి మండల కమిటీ నాయకులు జివిలికపల్లి పాండు, తండా రాములు, ఎం.డి గుంశీ, మామిడాల కనకయ్య, ఎత్తరి యాదగిరి, మైసయ్య, సీసా ఇస్తారి, చెరుకు అనీలు తదితరులు పాల్గొన్నారు.

## కొండపైన అలరించిన కూచిపూడి

**యాదగిరిగుట్ట, అక్టోబర్ 11 ప్రభాతవార్త :**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన కూచిపూడి నృత్యం అలరించింది. హైదరాబాద్ త్రినేత్ర ఆర్ట్స్ అకాడమీ వారు రాజ్ కుమార్ శిష్య బృందం వారిచే కూచిపూడి నృత్యం నిర్వహించారు.

## తోటి స్నేహితుని కుటుంబానికి అండగా పూర్వ విద్యార్థుల సాయం

**రాజాపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త:**



రాజాపేట మండలం బేగంపేట ఉన్నత పాఠశాల 199394 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు ఆగష్టు 21న మృతి చెందిన తోటి స్నేహితుని కుటుంబానికి శనివారం ఆర్థిక సాయం అందించారు.పాఠశాలలో కలిసి చదువుకున్న ఆముదాల రమేష్ ఆగష్టు 21వ, తేదీన మృతి చెందగా 1993 94 బ్యాచ్ స్నేహితులు అందరు కలిసి కుటుంభాన్ని ఓదార్చి మనోధైర్యాన్నీ ఇచ్చి 59,600 రూపాయలు జమచేసి రమేష్ పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపెద్దలు,పలువురు పార్టీలనాయకులు రమేష్ స్నేహితుల ను అభినందించారు.

## రఘునాథపురం బీసీయూలో అవకతవకలు

**అధికారి బదిలీ**

**రాజాపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త:**

నార్మాక్ యూనియన్ పరిధిలోని రాజాపేట మండలం రఘునాథపురం బల్క్ కూలింగ్ యూనిట్ (బీసీయూ)లో అవకతవకలు వెలుగుచూశాయి. పాల సేకరణలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు రావడంతో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బి.కృష్ణ ఆదేశాల మేరకు విచారణ ప్రారంభమైంది. రఘునాథపురం బీసీయూలో ప్రాసెసింగ్ సూపర్వైజర్‌గా పనిచేస్తున్న ఎం.రాజు అనే ఉద్యోగి, చల్లూరు అన్నదాత సొసైటీ పాల సేకరణలో అదనపు పరిమాణం చూపించి అక్రమాలు చేసినట్లు మేనేజర్ నివేదికలో పేర్కొన్నారు.ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపేందుకు హయత్ నగర్ మదర్ డైరీ కి చెందిన జనరల్ మేనేజర్ (పిఐ)ని విచారణాధికారిగా నియమించారు.15 రోజులలోగా అయన పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.ఇకపోతే,ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎం.రాజును రఘునాథపురం బీసీయూ నుండి హయత్ నగర్ మదర్ డైరీ కు తక్షణమే బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. రఘునాథపురం మేనేజర్ ఆయన్ని విధుల నుండి విడుదల చేసి సంబంధిత రికార్డులు విచారణాధికారికి అందించాల్సిందిగా సూచించారు.




## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

*తుంగతుర్తి, అక్టోబర్ 11. ప్రభాత వా*

రైతుల సంక్షేమమే ధ్యేయంగా, రైతును రాజును చేసే విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఖరీఫ్ సీజన్ కు సంబంధించి త్వరలో ప్రారంభం కానున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం కొనుగోలు చేయు ఎంఎస్పి పరికరాలను వైస్ చైర్మన్ చింతకుంట వెంకన్నతో కలిసి పంపిణీ చేసి మాట్లాడారు. రైతులకు అన్ని రకాల యంత్రాలు అందుబాటులో ఉన్నాయని, ప్యాడి క్లీనర్లు, మ్యాచర్లు, తార్పాన్లు, కొనుగోలు కేంద్రాలకు నిర్వాహకులు తీసుకుని వెళ్లాలని సూచించారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే ఖీ రైతు రుణమాఫీఖీ వరికి బోనస్ పథకాలను అమలు చేసిన ప్రజా ప్రభుత్వం ఇప్పుడు రైతు భరోసా పేరుతో తమది రైతు పక్షపాత ప్రభుత్వాన్ని సగర్వంగా చెప్పుకునే



విధంగా రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతుందని అన్నారు. అనంతరం దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో విప్లవం తీసుకొచ్చేందుకు ప్రధాని నరేంద్ర మోడీ స్వీకారం చుట్టిన కొత్త పథకం ప్రారంభ సందర్భంగా మార్కెట్ డైరెక్టర్లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ను వీక్షి ంచారు. రైతులకు అండగా ఉండేందుకు ధాన్య యోజన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భూక్య మధు నాయక్, సగ్గం నర్సయ్య, వాసం వెంకన్న, అమృతమల్లు, బానోత్ శ్రీను నాయక్, సిబ్బంది రమేష్, అఖిల్, లింగరాజు, ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మ్యాచర్ పరికరాలు పంపిణీ

*తిరుమలగిరి అక్టోబర్ 11 ప్రభాతవా*



తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మాచర్ చూసే పరికరాలను మార్కెట్ కమిటీ చైర్మన్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ లో ప్రధానమంత్రి ధన్ ధన్య వ్యవసాయ పథకం మరియు పప్పు ధాన్యాల స్వలంబన మిషన్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు సకాలంలో ధాన్యాన్ని మంచి మ్యాచ్ తో వచ్చి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందాలని ఆమె సూచించారు తిరుమలగిరి మార్కెట్ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఈ మ్యాచ్లు అందించినట్టు ఆమె చెప్పారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాపాక సోమేశ్ ఆఫీస్ వేణు రావు మార్కెట్ కార్యదర్శి సురేష్ నరసింహారెడ్డి ఖరీదుదారులు కమిషన్ దారులు మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు కార్యదర్శి మరియు సిబ్బంది పాలుగొన్నారు.

# నూతన పిఆర్సి కమిటీ రిపోర్టును ప్రకటించాలి

### .టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ రాములు




*.సూర్యాపేట టౌన్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలోని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ,ఉపాధ్యాయులకు సంబంధించిన నూతన పిఆర్సి కమిటీ రిపోర్టును వెంటనే ప్రకటించి అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టి ఎస్ యు టి ఎఫ్) రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .శనివారం టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయం సూర్యాపేట నందు టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్ .సోమయ్య అధ్యక్షతన జిల్లా ఆఫీస్ బేరర్ సమావేశం జరిగింది .ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాములు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఐదు విడతల కరువు భత్యం (డి ఎల)ను వెంటనే ప్రకటించాలని ,దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న పదవీ విరమణ పొందిన ఉద్యోగుల పెన్షనరీ బెనిఫిట్స్ కి సంబంధించిన బిల్లులను వెంటనే మంజూరు చేయాలని ,ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులైన జిపిఎఫ్ లోన్స్, పార్ట్ ఫైనల్స్, టీఎస్జిఎల్ఐ, సరెండర్ బిల్లులు ,మెడికల్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని, పర్యవేక్షణాధికారి పోస్టులైన డీఈవో, డిప్యూటీ డిఇఒ ,ఎంఈఓ పోస్టులను వెంటనే మంజూరు చేసి ఖాళీలను భర్తీచేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్, జిల్లా కోశాధికారి జి వెంకటయ్య, జిల్లా కార్యదర్శులు ఆర్ దామోదర్, ఎన్ నాగేశ్వరరావు, బి ఆడం, ఎస్ సోమయ్య ,వెలుగు రమేష్ ,చిలక రమేష్, డీ.లాలు, కే పాండురంగ చారి ,కే బాల సైదిరెడ్డి ,ఎం రవీందర్ ,ఎన్ సాంబయ్య ,ఎన్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం



*పెన్ పహాడ్, అక్టోబర్ 11( ప్రభాత వార్త )*

ప్రజాసేవ పట్ల నిబద్ధత, బాధ్యతతో ముందుకు సాగుతున్న దొంగరి గోపికృష్ణ పేదింటి ఆడబిడ్డ వివాహానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. మండల పరిధిలోని లింగాల గ్రామంలో ఏ పేదింటి ఆడబిడ్డ పెళ్లి కైనా పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తానని ఆయన ప్రకటించారు . అన్న విధంగానే గత కొన్ని సంవత్సరాల నుండి ఎంతోమంది ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సహాయం చేస్తున్నారు. అందులో భాగంగా శనివారం లింగాల గ్రామానికి చెందిన మామిడి కృష్ణయ్య కుమార్తెకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీల హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది

*తుంగతుర్తి . అక్టోబర్ 11. ప్రభాతవాక్తాంగ్రెస్*

ప్రభుత్వం అమలు కానీ ఆరు గ్యారెంటీ ల హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు శనివారం మండల పరిధిలోని బండ రామారం గ్రామంలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిమాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ఆడపడుచులను, అన్నదమ్ములను, వృద్ధులను, రైతులను నేరుగా కలిసి కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేస్తూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆదేశాలతో వాడవాడలా ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ పాలనపై కోపంగా



ఉన్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే వరకు వదిలిపెట్టేది లేదన్నారు. కేసీఆర్ కంటే గొప్పగా అభివృద్ధి చేస్తామని మాయమాటలతో ఆశలు పెంచి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఇకపై ఏ ఎన్నికలు వచ్చినా తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఆకారపు భాస్కర్, కొల్లూరి మహేందర్, పులుసు బక్కయ్య, ఉప్పుల వెంకన్న, చల్ల కృష్ణమూర్తి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుని కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా బి ఆర్ యస్ నాయకులు ధావుల

*జాజిరెడ్డిగూడెం అక్టోబర్11(ప్రభాత వార్త*

జాజిరెడ్డిగూడెం మండలం కోడూరు గ్రామానికి చెందిన తెలంగాణ మలి ఉద్యమకారుడు బొర్ర వెంకన్న తండ్రి అనారోగ్యంతో ఇటీవల మరణించారు. శనివారం బి ఆర్ యస్ జిల్లా నాయకులు మరియు మాజి జడ్పీటీసీ ధావుల వీరప్రసాద్ యాదవ్ బొర్ర వెంకన్న మరియు వారి కుటుంబంను పరామర్శించి సైదులు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ యువజన నాయకులు రవీందర్ నాయక్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు



## 26 వ వార్డులో ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమం

*సూర్యాపేట టౌన్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:*

ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత, మాజీ మంత్రివర్యులు ,సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆదేశానుసారంగా . జిల్లా కేంద్రంలోని శనివారం స్థానిక 26వ వార్డులో తాజా మాజీ కౌన్సిలర్ నిమ్మల స్రవంతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టిన కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి వార్డులో ప్రతి గడపగడపకు కాంగ్రెస్ బాకీ కార్డులు పంచుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయకుండా ఏ విధంగా ప్రజలను మోసంచేసిందో ప్రజలకు తెలియజేసిన... సూర్యాపేట జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ ఈ కార్యక్రమములో నల్లపాటి అప్పారావు (మాజీ కౌన్సిలర్) రేపల్లె రాజు, రేపల్లె ఉపేందర్, వట్టే లింగరాజు, యంజాల వెంకటేష్, వెంపటి శ్రీనివాస్, మంచికమిటీ శ్రీనివాస్, మన్నే మధు, ఆయుద్ పాష, సుదర్శన్, నాగరాజు, పవన్, మురళి, మరియు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారు.



## రక్తదాన శిబిరం

**అక్టోబర్ 11 కాజీపేట్ మండల్(ప్రభాతవార్త)**

హన్మకొండ,ఎం.జీ.ఎం వరంగల్ గారి కోరిక మేరకు క్రెడాయ్ వరంగల్ నేతృత్వం లో జిల్లాలో ముఖ్యంగా తలసీమియా వ్యాధి తో బాధపడుచున్న చిన్న పిల్లలకి సహాయకారిగా ఉండుటకు తేది 12.10.2025 రోజున ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు వేణుమాధవ్ ప్రాంగణం పబ్లిక్ గార్డెన్స్ హన్మకొండ లో ఏర్పాటు చేయుజరుగుతుంది.వరంగల్ జిల్లా క్రెడాయ్ ఆధ్వర్యంలో గతంలో 4 సార్లు కార్పొరేట్ సామాజిక బాధ్యత తలసేమియా,వ్యాధిగ్రస్థులకు,అత్యవసర వ్యాధిగ్రస్థులకు తక్షణ సహకారంగా ఉపయోగార్థం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయబడినది.క్రెడాయ్ వరంగల్ రక్తదాన శిబిరం లో ఆసక్తి కల,యువకులు,సామాజిక బాధ్యతగల వ్యక్తులు ,బిల్డర్స్, ప్రజలు అధిక సంఖ్య లో రక్తదాన శిబిరం లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం లో ముఖ్యంగా తలసేమియా వ్యాధిగ్రస్థులకు మరియు సగటు మనిషికి సహకారంగా ఉండి తన సామజిక బాధ్యతనునెరవేర్చగలరని కోరుచున్నాను

## కాజీపేటలో ఓటు చోరీ పై సంతకాల సేకరణ కార్యక్రమం

**అక్టోబర్ 11 కాజీపేట్ మండల్(ప్రభాతవార్త)**



ఓటు చోరీకి పాల్పడిన బీజేపీ ప్రభుత్వం,బీజేపీ కనుసన్నల్లో నడుస్తున్న ఈసీ తీరుపై రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ఈ రోజు ఓటు చోరీ పై సంతకాల సేకరణ కార్యక్రమం కాజీపేట చౌరస్తాలో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే,నాయిని.రాజేందర్ రెడ్డి,పార్లమెంట్ సభ్యురాలు,కడియం.కావ్య పాల్గొన్నారు.ఓటు చోరీ ఆపాలని కేంద్రానికి సంతకం చేసి తమ అభిప్రాయాన్ని తెలియజేశారు.ఓటు చోరీ పై బూత్ స్థాయి డివిజన్ స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు,ప్రజా ప్రతినిధులు ఇంటింటికీ తిరిగి సంతకాలని సేకరించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటు హక్కు కోల్పోవడం అంటే సర్వం కోల్పోవడం అని అన్నారు.బీజేపీ,బి ఆర్ ఎస్ పార్టీలు గతంలో ఓట్లను,అపహరించాయని,శాసన సఎన్నికల్లో,పార్లమెంట్ ఎన్నికల్లో వ్యత్యాసం ఉందని చెప్పారు.ప్రజలందరు మాకెందుకు అనుకుంటే బిజెపి ప్రభుత్వం ఈసీ తో కలిసి మన ఓట్లను చోరీ చేస్తున్నదని గుర్తు చేశారు.గడిచిన చాలా కాలంగా రాహుల్ గాంధీ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పాల్పడిన ఓట్ల చోరీపై అలుపెరుగని పోరాటం చేస్తున్నారని అన్నారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం లక్షల కోట్ల అప్పులు చేస్తూ,మతపరమైన రాజకీయాలకు పాల్పడుతు,ఆర్థిక సంక్షోభంలో దేశం ఉన్నప్పటికీ వారికి అధికార బదలాయింపు ఉంటుందని మండిపడ్డారు.రాహుల్ గాంధీ చేస్తున్న ఓటు చోరీ పోరాటంలో కేంద్ర ప్రభుత్వం,ఈసీ సరైన సమాధానం చెప్పలేదు మండిపడ్డారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను మోసం చేస్తున్న బీజేపీ తీరును ప్రజలు ఖండిస్తున్నారు. ఓటు చోరీలు, ఈసీ పాక్షి క వైఖరికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ స్వరం కలిపి పోరాటం చేయాలి. ఎన్నికలు స్వేచ్ఛగా, న్యాయంగా జరగాలి. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో కేంద్రంలో బీజేపీ తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను అణిచివేయాలని చూస్తోందనీ తెలిపారు

## జి ఎన్ ఎస్ స్టేడియంలో సౌత్ జోన్ ఖోఖో జట్ల ఎంపిక

### ముఖ్యఅతిథిగా విచ్చేసిన జంగా రాఘవరెడ్డి

**అక్టోబర్ 11, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

ఉమ్మడి వరంగల్ జిల్లా ఖోఖో సంఘము ఆధ్వర్యంలో సౌత్ జోన్ ఖోఖో నేషనల్ లో పాల్గొనే తెలంగాణ మహిళా మరియు పురుషుల జట్ల ఎంపిక స్థానిక జవహర్లాల్ నెహ్రూ స్టేడియం హనుమకొండ నందు శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్, ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎథిక్స్ కమిషన్ కన్వీనర్, కే కే యఫ్ ఐ సౌత్ జోన్ కమిటీ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర మరియు వరంగల్ జిల్లా ఖోఖో సంఘాల అధ్యక్షులు శ్రీ జంగా రాఘవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఖోఖో క్రీడాకారులకు అదేవిధంగా ఖోఖో అభివృద్ధికై గత 15 సంవత్సరాలనుండి మేము ఎంతో కృషి చేస్తున్నామని మీకు తగిన సౌకర్యాలు అత్యున్నత స్థాయిలో కల్పిస్తున్నామని దానికి అనుగుణంగానే దేశంలో తెలంగాణను ప్రథమ స్థానంలో నిలపాలని మీరు కూడా వ్యక్తిగతంగా ఉన్నత స్థానాలలో స్థిరపడాలని కోరారు. అదేవిధంగా రాబోయే సంవత్సరం అనగా జనవరిలో 2026 లో భారీ ఎత్తున కనివిని ఎరుగని రీతిలో కాజీపేటలో జాతీయస్థాయి సీనియర్ ఖోఖో పోటీలు నిర్వహిస్తున్నాము, దానిలో కూడా తెలంగాణను ప్రథమ స్థానంలో



నిలపాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు తెలంగాణ ఖో ఖో సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనాతి కృష్ణమూర్తి , హ్యాండ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్, హనుమకొండ జిల్లా లయన్స్ క్లబ్ మరియు అధ్యక్షులు పి సురేష్ బాబు, పెటా టీ యస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి ,ఉమ్మడి వరంగల్ జిల్లా మరియు కరీంనగర్ హైదరాబాద్ నిజామాబాద్ పెద్దపల్లి జిల్లాల కార్యదర్శులు తెలంగాణ ఖో ఖో సంఘ బాధ్యులు ఉమ్మడి వరంగల్ జిల్లా ఖో ఖో సంఘం బాధ్యులు తెలంగాణ ఉమ్మడి పది జిల్లాల నుండి దాదాపుగా 120 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులోఎంపికైన క్రీడాకారులు తెలంగాణ రాష్ట్రం పక్షాన కర్ణాటక రాష్ట్రంలో జరిగే దక్షి ణ భారత జాతీయ స్థాయి ఖో క్రీడలలో పాల్గొంటారు.

## బానిసత్వం వదిలేద్దాం రాజకీయ అధికారం చేపడదాంబహుజనులే

**అక్టోబర్ 11, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:ఆధిపత్య కులాల రాజకీయ పార్టీలు బి.సి లకు ఇచ్చే రిజర్వేషన్లు అవసరం లేదని బహుజనుల ఓట్లు బహుజనులకు వేసుకుంటే జనరల్ సీట్లన్నిటిలో బి.సి లు పోటీ చేసి గెలువచ్చని బి.సి నాయకులు ఉద్ఘాటించారు. స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుపై ఇటీవల తెలంగాణ హై కోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో బి.సి చైతన్య వేదిక, ఆల్ ఇండియా ఒబిసి జాక్ ఆధ్వర్యంలో బి.సి రిజర్వేషన్లు ఉద్యమ కార్యాచరణ అనే అంశంపై హనుమకొండ జిల్లా కేంద్రం ప్రెస్ క్లబ్ లో శనివారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు, విద్యార్థులు, న్యాయవాదులు మాట్లాడారు. బి.సి చైతన్య వేదిక చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, వి.సి.కె పార్టీ డాక్టర్ జిలకర శ్రీనివాస్, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస సుధీర్, బి.సి ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కూరపాటి వెంకటనారాయణ, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి తదితరులు మాట్లాడారు. బి.సి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమం లాగా విద్యార్థులు, ఉద్యోగస్తులు, న్యాయవాదులు, సబ్బండ వర్గాలవారు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఓట్లు వేసి అధికారం ఆధిపత్య కులాల వారికి ఇవ్వడమేంటి, హక్కులు, అధికారం కోసం వారిని అడుక్కోవడమేంటని, బహుజనుల ఓట్లు బహుజనులు వేసుకుంటే జనరల్ సీట్లలో సైతం బి.సి లే గెలవవచ్చని ఆ దిశగా బి.సి ఉద్యమ నాయకత్వం సిద్ధం కావాలని అన్నారు. బి.సి రిజర్వేషన్లకు ఎస్సీ, ఎస్టీ ల మద్దతు ఉంటుందని, రిజర్వేషన్లు సాధించే వరకు వారు వెన్నంటి ఉంటామని హామీ ఇచ్చారు. బి.సి కుల జనగణన జరిపి బి.సి లకు విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో రిజర్వేషన్ల కల్పన విషయంలో అన్ని పార్టీలు బి.సి లను మోసం చేస్తున్నారని, రాజకీయ పార్టీల మోసాలను గ్రామ గ్రామాన తిరిగి ప్రజలను చైతన్యం చేయాలని, రిజర్వేషన్ల సాధన కోసం పార్టీలకు అతీతంగా అన్ని సంఘాలతో కలిపి ఒక ఫ్రంట్ గా ఏర్పడి ఉద్యమాన్ని ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు తాడిశెట్టి క్రాంతికుమార్, చాపర్తి కుమార్ గాడ్గే, గొల్లపల్లి వీరస్వామి, బక్కి యాదగిరి, సోమిడి అంజన్ రావు, వేణుమాధవ్, ధర్మపురి రామారావు, తిరుపతి, నూర సంపత్ పటేల్, జంగిలి శ్రీనివాస్, పెండెల సంపత్ పటేల్, శ్రీధర్ రాజు, నలిగింటి చంద్రమోళి, సాయిబాబ, కేడల ప్రసాద్, మధుపాక ఎల్లన్న, సూత్రపు అనిల్, రావులకారు వెంకటేష్, ఐతం నగేష్, పెరమాండ్ల వెంకటేశ్వర్లు, న్యాయవాదులు చిల్ల రాజేంద్రప్రసాద్, రాచకొండ ప్రవీణ్ కుమార్, కందగట్ల సుధాకర్, అల్లం నాగరాజు, ఎగ్గడి సుందర్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

## సీజేఐ పై దాడికి నిరసనగా గంభీరావుపేట బంద్

**గంభీరావు పేట, ప్రభాతవార్త:**

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడి నిరసిస్తూ శనివారము గంభీరావుపేట మండల కేంద్రంలో తలపెట్టిన బంద్ విజయవంతమైంది. మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో బంద్ నిర్వహింపజేశారు.చక్రధర్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## బీ.ఆర్.ఎస్ నేతల మాటలు తీరు గురువింద గింజ లాగా ఉంది

**రాయపర్తి ప్రభాతవార్త**



అక్టోబర్ 11 కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఫైర్బీసీలపై ప్రేమ ఉంటే కేసు విచారణలో ఉండగా బీజేపీ బి ఆర్ ఎస్ లు ఎందుకు స్పందించ లేదు..బీసీల హక్కులపై బీ.ఆర్.ఎస్ నోరు విప్పడం హాస్యాస్పదం..!బురద రాజకీయాలు మానకుంటే...తగిన గుణపాఠం తప్పదుబీసీల హక్కుల కోసం కట్టుబడి ఉన్న సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై బీ.ఆర్.ఎస్ నేతలు విమర్శలు చేయడం సిగ్గుచేటు అని కాంగ్రెస్ పార్టీ రాయపర్తి మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ...దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ అగ్రనేత, పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా, సమాజంలో వెనుకబడిన వర్గాలకు తగిన న్యాయం చేసే దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కామారెడ్డి డిక్లరేషన్లో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం చట్టపరమైన అన్ని ప్రక్రియలు పూర్తి చేసిందని చెప్పారు. అయినా కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీ.ఆర్.ఎస్లు కలసి కుట్రలు పన్ని అడ్డంకులు సృష్టిస్తున్నాయని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల అమలులో భాగంగా ప్రభుత్వం కుల గణన చేపట్టడమే కాకుండా, ఏక సభ్య కమిషన్ను కూడా నియమించిన విషయాన్ని గుర్తుచేశారు. ఆర్డినెన్స్ ను గవర్నర్ వద్దకు పంపితే... దాన్ని రాష్ట్రపతి వద్దకు పంపి నెలలు గడిచిపోయినా నేటివరకు తేల్చకుండా నాన్చుతున్నారు. ఈ వ్యవహారంలో బీ.ఆర్.ఎస్ ఒక్కసారైనా నిరసన తెలిపిందా..? అని రవీందర్ రెడ్డి ప్రశ్నించారు..... బీసీల పట్ల మీ చిత్తశుద్ధి ఇంతేనా..? అని ఆయన నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు న్యాయం చేస్తుంటే, బీ.ఆర్.ఎస్, బీజేపీలు తట్టుకోలేక రాక్షసానందం పొందుతున్నాయి. తాత్కాలికంగా కోర్టు ఇచ్చిన బ్రేక్ను చూసి సంతోషపడుతున్నారు. కానీ బీసీలకు నిజమైన న్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ మాత్రమే అని రవీందర్ రెడ్డి స్పష్టం చేశారు. బురద రాజకీయాలు మానకుంటే ప్రజలే గత అసెంబ్లీ , పార్లమెంటు ఎన్నికలలో తీర్పునే పునరావృతం చేస్తారని బీ.ఆర్.ఎస్, బీజేపీలకు తగిన గుణపాఠం చెబుతారూ .. అని రాబోయే రోజుల్లో ఈ రెండు పార్టీలు తెలంగాణ రాజకీయాల్లో కనుమరుగవడం ఖాయం అని ఆయన హెచ్చరించారు.

## రాశి సిడ్స్ ఆధ్వర్యంలో పత్తి పంటపై క్షేత్ర ప్రదర్శన

**పరకాల, అక్టోబర్ 11(ప్రభాతవార్త**



:పరకాల మండలం నాగారం గ్రామంలో గౌరు రమణారెడ్డి పత్తి చేనులో రాశి సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ క్షేత్ర ప్రదర్శనలో నాగారం, మల్లక్క పేట, లక్షీ మ్రపురం గ్రామ రైతులు దాదాపు 150 మంది పాల్గొని సందర్శించారు.ఈ సందర్భంగా రాశి సీడ్స్ టేరిటరీ సేల్స్ మేనేజర్ పవన్ రెడ్డి మాట్లాడుతూ రాశి సిడ్స్ హైబ్రిడ్ పత్తి తొందరగా పంట కాపు వచ్చే రకం అని,రెండో పంట వేసుకొనే రైతులకు అనుకూలం అని,ప్రతికూల పరిస్థితులను తట్టుకొని ఎక్కువ కాయలను నిలుపుకొని రైతులకు అత్యధిక దిగుబడిని ఇచ్చే రకమని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు డీలర్లు రాశి కంపనీ పి ఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రజా కళాకారుడు ఎర్రజెండా ముద్దుబిడ్డ వల్దాస్ లింగయ్య మరణం పార్టీకి తీరని లోటు

*పెన్ పహాడ్, అక్టోబర్ 11( ప్రభాతవార్త )*

మండల పరిధిలోని ధర్మపురం గ్రామానికి చెందిన ప్రజా కళాకారుడు ఎర్రజెండ ముద్దుబిడ్డ వల్దాస్ లింగయ్య ఈరోజు అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఆయన పార్థిక దేహం పై ఎర్రజెండా కాఫీ జోహార్లు అర్పించి ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ మాట్లాడుతూ లింగయ్య చిన్నతనం నుండే ఎర్రజెండా చేరాబట్టి మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలను చైతన్య చేయడం కోసం ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో పాట ఆటల ద్వారా ప్రజలను మేల్కొల్పి ప్రజా ఉద్యమాలు నిర్వహించారు వారి యొక్క ఆసియా సాధన కోసం ప్రతి ఒక్కరూ ఎర్రజెండా పక్షాన ప్రజా పోరాటాలు



నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నెమ్మాది లక్షి ్మ. మండల కమిటీ సభ్యుడు రణపంగబుచ్చి రాములు. శాఖ కార్యదర్శి మోదుగు రవీందర్ రెడ్డి . నెమ్మది లింగయ్య. వల్దాస్ సైదులు నెమ్మది రాధాకృష్ణ .వెంకయ్య .సోమయ్య. శ్రీకాంతు .తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవం

*..నూతనకల్.. అక్టోబర్ 11 ప్రభాతవార్త.*



.అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని మండల పరిధిలోని గుండ్ల సింగారం కస్తూరి బా గాంధీ బాలికల పాఠశాలలో మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఎస్ ఓ మాధవి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు తండు నాగరాజు, ఆర్ రామిరెడ్డి లు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి బి.రవికుమార్ లు పాల్గొని మాట్లాడుతూ బాలికల సాధికారికత గురించి తెలియజేస్తూ, ప్రతి ఒక్కరు సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండే విధంగా భవిష్యత్తు ఆలోచనలు చేసుకోవాలని, నేడు ఉన్నత స్థాయిలో ఉన్న ఐఏఎస్, ఐపీఎస్, జడ్జిలు, డాక్టర్స్ అందరూ గ్రామస్థాయి నుండి, నిరుపేద కుటుంబం నుండి వచ్చిన వారినని తెలిపారు. జాతీయ స్థాయిలో ఉన్నత శిఖరాలకు ఎదిగిన విద్యార్థుల గురించి తెలియజేశారు. పిల్లలను అన్ని విధాలుగా ఆదుకోవడానికి చట్టాలు బలంగా ఉన్నాయని తెలిపారు. ఆడపిల్లల సంరక్షణ, చదువు ప్రాముఖ్యత, భవిష్యత్తులో ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారాల గురించి తెలియజేశారు. బాల్య వివాహం వల్ల జరిగే అర్థాలు నష్టాల గురించి తెలియజేశారు. ఆడపిల్ల అన్ని రంగాలలో ముందు ఉండాలని తెలిపారు. ఈ వయసులో తీసుకునే కొన్ని తొందరపాటు నిర్ణయాల వలన చాలామంది జీవితాలు కోల్పోయి సమస్యలతో బాధపడుతున్నారని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది నాగరాజు, శ్రీలక్షి ్మ, చైల్డ్ లైన్ నెంబర్ కల్పన, బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పశువైద్య శిబిరం ఏర్పాటు

డాక్టర్ వినయ్ కుమార్

*మాడుగులపల్లి, అక్టోబర్ 11ప్రభాతవార్త*



పశు సంవర్ధకశాఖ, ప్రాథమిక పశు వైద్యశాల మాడుగులపల్లి ఆధ్వర్యంలో మండల కేంద్రం లో, సోవ ు, మంగళ ూవారాల లో ప్రత్యేక పశు వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు మం డల పశు వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ తెలిపారు. చుడి నిలవని పశువులకు పరీక్షలు నిర్వహి ంచబడున ూని, దూడలకు నట్టల మందులు ఇవ్వడం జరుగుతుందని, పాడి రైతుల ు, పశు పోషకులు ఈ అవకాశన్ని వినియోగించు కోవాలని తెలిపారు.

## దామోదర్ రెడ్డికి ఘన నివాళిని అర్పించిన కాంగ్రెస్ నాయకులు

*నాగారం అక్టోబర్ 11 ప్రభాత వార్త.*



దివంగత నేత మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి గారికి ఆయన నివాసంలో శనివారం కాంగ్రెస్ పార్టీ పలువురు నాయకులు వేరువేరుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కడారి యాదవ రెడ్డి జాజుల వీరయ్య ఎలమ కంటి సోమన్న శీ లా కృష్ణమూర్తి నాతి శ్రీనివాస్ కోలిపాక సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ర్నారెడ్డి దామోదర్ రెడ్డి సంతాప సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక

*..తుంగతుర్తి . అక్టోబర్ 11. ప్రభాతవామ్త్రాజీ*


మంత్రి ర్నారెడ్డి దామోదర్ రెడ్డి గత బుధవారం( అక్టోబర్ 1 ) నామృతి చెందిన సంఘటన విధితమే. ర్నా రెడ్డి దామోదర్ రెడ్డి సంతాప సభను మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఎస్పి నరసింహ తెలిపారు. ఈ సంతాప సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెలిఫ్యాడ్ ఏర్పాట్ల స్థల పరిశీలన శనివారం మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో పరిశీలించారు. ముఖ్యమంత్రి తో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు నలమాద ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ ,జిల్లా ఎమ్మెల్యేలు ,ఎంపీలు లతోపాటు సుమారుగా 50 వేల నుండి 60 వేల వరకు ప్రజలు



హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ప్రసన్నకుమార్, ఆర్డీవో వేణుమాధవ్, ఆర్ ఎన్ బి ఈ ఈ సీతారామయ్య. డి ఈ పద్మావతి. ఏఈ యుగంధర్ రామ్ రెడ్డిసర్వోత్తమ్ రెడ్డి ,రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్ ,సూర్యపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వేనారెడ్డి ,పోతు భాస్కర్, సిఐలు ఎస్సైలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పిఏసియస్ చైర్మన్

*జాజిరెడ్డిగూడెం అక్టోబర్11(ప్రభాత వార్త )*



శనివారం కొమ్మాల గ్రామానికి చెందిన మర్యాద వెంకన్న సైదమ్మ గార్ల కుమారుడు అక్షయ్‌శైలజ వివాహ వేడుక అర్వపల్లి లక్షి ్మ ఫంక్షన్ హాల్లో జరుగగా ఉమ్మడి జాజిరెడ్డిగూడెం మండల పిఏసియస్ చైర్మన్ కుంట్ల సురేందర్రెడ్డి హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. ఈ వేడుకలో కుక్కడపు సైదులు, కె శ్రీనివాసరెడ్డి, ప్రవీణ్, కె గోవర్ధన్రెడ్డి, వి వెంకటయ్య, వి నర్సింహా, కె మల్లయ్య, వి ప్రభాకర్ యం సాయిబాబు, శేఖరరెడ్డి పాల్గొన్నారు

## బాలికల సాధికారతను పెంపొందించాలి

ఎస్ఐ గోపికృష్ణ

*పెన్ పహాడ్, అక్టోబరు 12( ప్రభాత వార్త)*

అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జస్ట్ రైట్స్ యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై కస్తల గోపికృష్ణ, ఎయిడ్ సంస్థ మండల కమ్యూనిటీ సోషల్ మొబైలేజర్ వి. సోమన్న మాట్లాడుతూ బాలికల విద్య, ఆరోగ్యం, భద్రత , వంటి అంశాలపై దృష్టి సారించాలని అన్నారు. బాల్య వివాహాలు చేయడం నేరమని , వాటిని నిర్మూలించాలని తెలిపారు. బాలికల హక్కులను పరిరక్షి ంచాలని,



బాలికల పై జరిగే దాడులను హింసలను అరికట్టాలని అక్టోబర్ 11న బాలికల దినోత్సవం సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆసియా జెబినా, ఆల్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఫౌండర్ షేక్ అలీముద్దీన్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## విద్యుత్ షాక్ తో వాటర్ మెన్ మృతి

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి వాటర్ మెన్ మృతి చెందిన సంఘటన శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలో చోటు చేసుకుంది. మండల కేంద్రంలోని దోసల గూడెం కాలనీకి చెందిన తుమ్మల రమేష్ (40) స్థానిక మేజర్ గ్రామపంచాయతీ నందు వాటర్ మెన్ గా పనిచేస్తున్నాడు. గ్రామంలో మంచినీళ్లు రావడంలేదని పంచాయతీ సిబ్బందితో కలిసి స్థానిక వెంకటాద్రి చెరువు నందు బోరు మోటారు మరమ్మతు చేసే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువు పూర్తిస్థాయిలో నిండి చెరువు నీటిలో ఉన్న మోటారు బాగు చేసే క్రమంలో విద్యుత్ షాక్ తగిలి మృతిచెందాడు. మృత కుటుంబానికి పంచాయతీ పక్షాన నష్టపరిహారము అందించి కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం కల్పించాలని భార్య లతతో పాటు కుటుంబీకులు మృతదేహం వద్ద బోరుణ విలపించారు. హామీ ఇచ్చేంతవరకు శవాన్ని పంపేది లేదని తేల్చి చెప్పారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, పీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం, డిఎల్పిఓ వీరభద్రయ్య సంఘటన స్థలానికి చేరుకొని వారిని శాంతింప చేశారు. ప్రభుత్వానికి నివేదించి ఆర్థిక సహాయం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం వచ్చేలా ప్రయత్నిస్తానని వారికి వివరించారు. చివరికి కుటుంబీకులు శాంతించగా శవాన్ని పోస్టుమార్టంకై ఏరియా ఆసుపత్రికి తరలించారు. భార్య లత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

*గంభీరావుపేట, ప్రభాతవార్త*

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ పిలుపునిచ్చారు. సింగిల్ విండో ఆధ్వర్యంలో శనివారము గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామం తో పాటు పలు గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ప్రభుత్వము రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పిస్తుందని, దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీఎస్ఓ రామకృష్ణ లతోపాటు డి సి ఓ రైతులు నాయకులు పాల్గొన్నారు.



# ప్రజలను ఇబ్బందులు పెట్టిన.దౌర్జన్యాలకు పాల్పడ్డ కఠిన చర్యలు

తప్పవు.ఎస్పీ నరసింహ.

సూర్యాపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త



:దీర్ఘకాలిక పెండింగ్ కేసుల పరిష్కారం, పోలీసు సిబ్బంది సంక్షేమం, ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండడం, రౌడీషీటర్స్ ట్రబుల్ మాంగర్స్ పై నిఘా, సాంకేతిక సద్వినియోగం, పోలీసు లక్ష్యాలు, ఉద్దేశ్యం అంశాలపై ఈరోజు డీఎస్పీలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు స్థాయి అధికారులతో జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పీ నరసింహ సమీక్ష నిర్వహించారు. ప్రజల మద్దతుతోనే ఆధునిక పోలీసులను నిర్వహించగలం అని ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పోలీసు విభాగం ప్రజలకు వేగవంతమైన నాణ్యమైన, నైపుణ్యంతో కూడిన పారదర్శకమైన పోలీస్ సేవలను అందించడానికి కృతజ్ఞత ఉన్నది అని, దీనిలో భాగంగానే రాష్ట్ర పోలీస్ శాఖ అత్యాధునికమైన సాంకేతికని కలిగి ఉన్నది అని ఎస్పీ తెలిపారు. క్షేత్రస్థాయిలో పోలీసు విధులను ఇన్స్పెక్టర్లు, డీఎస్పీలు నిశిత పర్యవేక్షణ చేస్తేనే ఆధునికపోలీసింగ్,విజయవంతంగా ముందుకు వెళుతుందని సాంకేతికమైన సేవలను విస్తృతపరచవచ్చు అని తెలిపారు. ఇందుకోసం ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండడం చాలా ముఖ్యం, పోలీస్ స్టేషన్లో కిందిస్థాయి సిబ్బంది నుండి పై స్థాయి వరకు ప్రతి ఒక్కరి సంక్షేమం చూస్తూనే విధులు నిర్వహణలో పటిష్టంగా పనిచేసేలా కృషి చేయాలని తెలిపారు. నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజల రక్షణలో భద్రతలో బాధ్యతగా ఉండాలని ప్రతి ఫిర్యాదుదారునికి నమ్మకం కలిగించేలా పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు. ప్రజలను ఎవరైనా వ్యక్తులు దౌర్జన్యంతో బెదిరింపులకు గురిచేసిన ఇబ్బందులు కలిగించిన అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. రౌడీ షీటర్స్ ట్రబుల్ మందసపై జిల్లా వ్యాప్తంగా ప్రతిష్టనిగా ఉంచామని వారి యొక్క స్థితిగతులను ఎప్పటికప్పుడు డిజిటల్ జియో ట్యాగింగ్ కు అనుసంధానం చేసి పర్య వేక్షణ చేస్తున్నామని తెలిపారు. కేసుల దర్యాప్తులో న్యాయం సాధించాలని ప్రతి కేసును త్వరితగతిన ఛేదించాలని సూచించారు. ప్రజల భద్రత విషయంలో సీసీ కెమెరాలు అత్యంత ప్రామాణికమైనవని సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలి అని జిల్లాలో ఎక్కువ మొత్తంలో సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం నేను సైతం కమ్యూనిటీ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, సమాజంలో అత్యంత తీవ్రమైన ప్రమాదకరంగా ఉన్న గంజాయిని క్షేత్రస్థాయిలో నిర్మూలించాలని ఆదేశించారు, రోడ్డు భద్రతా చర్యల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సైబర్ మోసాల పట్ల ప్రజలను చైతన్యవంతం చేయాలని సూచించారు, విధులు చేస్తున్న ప్రదేశంలోనే అందుబాటులో ఉంటూ ఎల్లప్పుడు ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి లు రవీందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, డీఎస్పీలు ప్రసన్నకుమార్, రవి, నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు రాజశేఖర్, వెంకటయ్య, నాగేశ్వరరావు, శివశంకర్, రామకృష్ణారెడ్డి, చరమందరాజు మరియు ఐటి టెక్నాలజీ ఆర్ఎస్ఐ రాజశేఖర్ సిబ్బంది ఉన్నారు.



# విభాగంలో సహ చట్టం బోర్డులను ఏర్పాటు చేయాల్సిందే

వార్తా కథనంపై సమీక్ష సమావేశంలో ప్రత్యేక చర్చ

జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు

భువనగిరి అక్టోబర్ 10 ప్రభాతవార్త:

సమాచార హక్కు చట్టానికి తూట్లు, బోర్డుల ఏర్పాట్లలో తీవ్ర నిర్లక్ష్యం అనే శీర్షికతో ఇటీవల వార్తలో ప్రస్తుతమైన ప్రత్యేక కథనంపై శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమీక్ష సమావేశంలో ప్రత్యేక చర్చ జరిగింది. సమాచార హక్కు చట్టం వారోత్సవాల భాగంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా పరిధిలోని వివిధ శాఖ అధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్ష సమావేశంలో బోర్డ్ల ఏర్పాటు చేయడంలో కొన్ని శాఖల అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నట్లు వచ్చిన కథనాల పట్ల జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు స్పందించారు. సహ చట్టం అమలులో నిర్లక్ష్యమైన ధోరణి అవలంబిస్తే సమస్యలు మరింత జటిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం మార్గం లభించదన్నారు ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సహ చట్టం బోర్డులను ఏర్పాటు చేయడంతో పాటు సంబంధిత అధికారుల పేర్లను పేరు కొనడంతో పాటు మొబైల్ నెంబర్లను స్పష్టంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు స్పష్టమైన




# ధాన్యం దిగుబడిలో తెలంగాణ రాష్ట్రం అరుదైన రికార్డు సాధించింది

.రాష్ట్ర పౌరసరఫరాల శాఖ, నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

భువనగిరి ,అక్టోబర్ 11 ప్రభాతవార్త :

ధాన్యం దిగుబడిలో తెలంగాణ రాష్ట్రం అరుదైన రికార్డు నమోదు చేసుకుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి, మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ల సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన రైతాంగ అనుకూల విధానాలతోటే ఇది సాధ్యపడిందని ఆయన స్పష్టం చేశారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే ధాన్యం దిగుబడి లో అత్యధికంగా 148.3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి సాధించిన రాష్ట్రంగా తెలంగాణా నిలబడిందని, తాము అధికారంలోకి వచ్చాక సాగు అయిన మూడు పంటలలో ఒక పంట మరో పంటతో పోటీ పడుతూ మూడు పంటలలోను ధాన్యం దిగుబడి లో రికార్డు సృష్టించిందన్నారు. ఈ వానాకాలంలో 148.3 లక్షల దిగుబడి అందుకు తార్కాణమన్నారు. ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందని ఆయన చెప్పారు.22 వేల నుండి 23 వేల కోట్ల వ్యయంతో ధాన్యం కొనుగోలు చేస్తామని ఆయన చెప్పారు.దిగుబడి అయిన మొత్తంలో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యా కొనుగోలుకు ప్రభుత్వం నిర్ణయిం చిందని,అందులో 40 లక్షల మెట్రిక్ టన్నుల సన్నాలు, 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దొడ్డ రకాలు ఉన్నాయన్నారు . ధాన్యం కొనుగోలు కు రాష్ట్ర వ్యాప్తంగా 8342 కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామన్నారు. అందులో కామారెడ్డి, నిజామాబాద్, మెదక్,సిద్దిపేట, నల్లగొండ జిల్లా కేంద్రాలలో ఇప్పటికే 1205 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాల కల్పనకై అధికారులు ప్రత్యేక దృష్టిసారిస్తున్నారని ఆయన చెప్పారు.ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పై ఈ నెల 16 న హైదరాబాద్ లో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నామన్నారు.ధాన్యం కొనుగోళ్ల పై ప్రభుత్వం రూపొందించిన విధి విధానాలను ఇప్పటికే క్షేత్ర స్థాయిలో అధికారులకు పంపించామన్నారు.అక్టోబరు 1 న ప్రారంభంఅయిన ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ జనవరి రెండో వారంలో పూర్తి అవుతాయన్నారు.యాదాద్రి భోనగిరి జిల్లాలో కొనుగోళ్ల అంశాన్ని ఆయన ప్రస్తావిస్తూ రెండు లక్షల 83 వేల 18 ఎకరాల విస్తీర్ణంలో జరిగిన సాగులో 7.79 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందన్నారు. జిల్లా కలెక్టర్ మంత్రిప్రగడ హనుమంతరావు అధ్యక్షతన జరిగిన ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదవ్,శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,మందుల సామ్యూల్,పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, గ్రంధాలయం చైర్మన్ అవేజ్ చిస్తీ, జడ్పీ సీఈఓ శోభా రాణి, ఆర్ డి ఓ లు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి, జిల్లా ఇరిగేషన్ యస్ ఈ రవీందర్,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, పౌర సరఫరా మేనేజర్ హరికృష్ణ సివిల్ సప్లై అధికారి రోజారాణి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# బరోడా రంజీ ట్రోఫీ ఫీల్డింగ్ కోచ్ గాఎంపికైన కొండమడుగు వాసి




బీబీనగర్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా మండలం కొండమడుగు గ్రామానికి చెందిన చంద్రగోని బాల గణేష్ గౌడ్ బరోడా రంజీ ట్రోఫీ టీంకు ఫీల్డింగ్ కోచ్ గా ఎంపి కయ్యారు. ఈ రంజీ ట్రోఫీ లో భారత ఆట గాళ్లు హార్దిక్ పాండ్య, కృణాల్ పాండ్యా, జితేష్ శర్మ ఈ టీం లో ఆడనున్నారు. కొండమడుగు గ్రామానికి చెందిన చంద్రగోని బాల గణేష్ గౌడ్ రంజీ ట్రోఫీ ఫీల్డింగ్ కోచ్ గా ఎంపిక కావడం పట్ల మండల గ్రామ నాయకులు పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## ప్రాణదాన వాహనాన్ని కేటాయించండి

నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 11

29 గ్రామపంచాయతీలతో కూడిన నార్కెట్పల్లి మండలంలో ఎప్పుడు ఎటువంటి ప్రమాదాలు జరిగి ఎవరి ప్రాణాలు సంకటంలో పడతాయో తెలియదు అటువంటి మండలానికి ఆపద సమయంలో ఆదుకునే 108 అంబులెన్స్ ఒక్కటే ఉండడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నందున ఆరోగ్యశాఖ అధికారులు మరో ప్రాణదాన వాహనాన్ని కేటాయించాలని కోరారు భారతీయ జనతాపార్టీ యువమోర్చా మండల అధ్యక్షులు యాట చంద్రశేఖర్. శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఈ మేరకు వినతి పత్రాన్ని అందించి మాట్లాడారు. నార్కెట్పల్లిలో ప్రస్తుతం 108 అంబులెన్స్ ఒక్కటే ఉన్నది. నార్కెట్పల్లి మండలంలో నేషనల్ హైవే ఉన్న కారణంగా ఎక్కువ రోడ్డు ప్రమాధాలు జరుగుతున్నాయి. కానీ అత్యవసర పరిస్థితులలో ఒక్కటే అంబులెన్స్ ఉండడంతో సరైన సమయంలో గాయపడ్డవారిని ఆసుపత్రికి చేర్చలేక మరణాల బారిన పడుతున్నారు. 16022025 రోజున కట్టంగూర్ లో ఒక యాక్సిడెంట్ కాగా అదే సమయంలో గోపలాయిపల్లి గుట్ట స్టేజి వద్ద మరొక యాక్సిడెంట్ అయ్యింది. ఉన్న ఒక్క అంబులెన్స్ కట్టంగూర్ వెళ్లి అక్కడి పేషెంట్లను కామినేనికి తీసుకువచ్చి మరల అదే అంబులెన్స్ గోపలాయిపల్లి వచ్చి అక్కడ గాయ పడిన వారిని తీసుకుపోయే లోపు గోపలాయిపల్లి స్టేజి వద్ద గాయపడిన క్షతగాత్రులకు తీవ్రంగా రక్త స్రావం జరిగి ప్రాణాపాయ స్థితి ఏర్పడింది. అక్కడి డాక్టర్లు సైతం సకాలంలో తీసుకువచ్చి ఉంటే ఇంత సీరియస్ కాకపోవచ్చు అని అన్నారు. ఇవే కాకుండా ఇలాంటి ఎన్నో సంఘటనలు జరిగి ఎంతో మంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు.కావున ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు మరోక అంబులెన్సును ఏర్పాటు చేసి, ప్రజల ప్రాణాలను కాపాడాల్సిందిగా మనవి చేస్తున్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులకు బ్లౌజులు, మాస్కుల పంపిణీ


కట్టంగూర్, అక్టోబర్ 12, ప్రభాతవార్త,



లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్‌కింగ్స్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం టాక్ ఆన్ వెల్ బీయింగ్ శానిటేషన్ వర్కర్స్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉపాధ్యాక్షుడు రెడ్డిపల్లి సాగర్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.పట్టణాల పరిశుభ్రతకు ప్రధాన శక్తిగా నిలుస్తున్న శానిటేషన్ వర్కర్ల సేవలు మన సమాజంలో అత్యంత కీలకమన్నారు. కార్మికుల అహర్నిశ కృషి వల్ల వీధులు, కాలనీలు, మార్కెట్లు పరిశుభ్రంగా ఉంటాయని తెలిపారు. పరిశుభ్రమైన సమాజం కోసం పాటుపడే పారిశుద్య కార్మికులను ప్రతి ఒక్కరు గౌరవించాలన్నారు. అనంతరం క్లబ్ సభ్యులు కార్మికులకు బ్లౌజులు మాస్కులు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివ ప్రసాద్, ఉపాధ్యక్షుడు కల్లూరు వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి బసవోజు వినోద్, కోశాధికార రాములు, సభ్యులు ఆక వరపు బ్రహ్మాచారి, రాపోలు వెంకటేశ్వర్లు. కడవేరు మల్లిఖార్జున్, జీపి సిబ్బంది ఎరకల సత్తయ్య, పారిశుద్య కార్మికులు ఉన్నారు.

## రామప్పను సందర్శించిన మాజీ డిజిపి

### శాలువాతో సన్మానించిన ఎస్సై చల్ల రాజు



**ములుగు, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** ప్రపంచ ప్రఖ్యాతి చెంది యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ను ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ జె. వి. రాములు శనివారం సందర్శించారు. ఆలయ పూజారులు సిబ్బంది ఆయనను సాధ్వారగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ డిజిపిని వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు శాలువాతో సత్కరించారు.

## కాంగ్రెస్ బాకీ కార్డులు" పంపిణీ

నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 11

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తి చేయని కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిన విషయాలను బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కార్డుల రూపకంగా తయారుచేసి ప్రజలకు పంపిణీ చేశారు. శనివారం మండల యువజన నాయకులు పుల్లెంల వెంకట్ ఆధ్వర్యంలో నకిరేకల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆదేశాల మేరకు నార్కెట్పల్లి పట్టణంలోని ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను, ఎన్నికల గ్యారెంటీ కార్డు ప్రకారం 22 నెలలలో ప్రజలకు ఇవ్వవలసిన హామీలను, ఉద్యోగాలను, నిరుద్యోగ భృతి, ఇవ్వకుండా చేస్తున్న మోసాలను "కాంగ్రెస్ బాకీ కార్డుల" పేరుతో రూపొందించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తి చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని, వారికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలే గట్టిగా బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు



పుల్లెంల వెంకట్,పుల్లెంల మహేష్,పట్టణ అధ్యక్షుడు నడింపల్లి మహేష్ యాదవ్, మాజీ కోఆప్షన్ సభ్యులు వాజిద్ అలీ,రాగిరి శివశంకర్,జెట్టి వెంకన్న, ప్రజ్ఞాపురం శివ,తొగరవెల్లి నాగరాజు,పగిళ్ల శివశంకర్,ప్రజ్ఞాపురం రాము, ప్రజ్ఞాపురం అశోక్,ఏషం శ్రీకాంత్,పెండోట ప్రవీణ్, అజయ్, ప్రజ్ఞాపురం ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ వెంటనే అమలయ్యేలా చూడాలి

నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 11



తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు లక్షలు రుణమాఫీ చేస్తామని ప్రకటించి ఇంతవరకు అమలు చేయలేదని ప్రభుత్వంతో మాట్లాడి వెంటనే అమలు అయ్యే విధంగా చూడాలని తెలంగాణ చేనేత ఐక్యవేదిక నల్లగొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోచం వెంకటేశ్వర్లు కోరారు. శనివారం మండలంలోని అమ్మనబోలు గ్రామంలో పలు కార్యక్రమాలలో పాల్గొనడానికి వచ్చిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంను మర్యాదపూర్వకంగా కలుసుకుని ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ చేస్తామని గత ఏడాది సెప్టెంబర్ 9న హైదరాబాదులో జాతీయ చేనేత సాంకేతిక సంస్థ ఎన్ఐహెచ్టి ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ప్రకటించారు,రుణమాఫీ నేటి వరకు అమలు కాలేదు, ప్రభుత్వంతో మాట్లాడి రుణమాఫీ వెంటనే అమలు చేసే విధంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిపంపుల చేనేత సహకార సంఘం డైరెక్టర్ రాపోలు వెంకటేశం,వనం మార్కండేయ,దేవలపల్లి మల్లేశం తదితర చేనేత కార్మికులు పాల్గొని రుణమాఫీ కొరకు వినతి పత్రం అందజేశారు.

## ప్రతి గ్రామానికి ప్రణాళిక ఉంటేనే అభివృద్ధి సాధ్యం

**రానున్న రోజుల్లో మున్సిపాలిటీ ఏర్పాటు.**
**ఏటూరు నాగారం ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం.**
**కోటి రూపాయల నిధులతో నిర్మించనున్న వెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన**
**చేసిరాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**



ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 11, ప్రభాతవార్త :గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే మాస్టర్ ప్లాన్ తయారు చేసుకోవాలని, మాస్టర్ ప్లాన్ ద్వారానే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.శనివారం ఏటూరు నాగారం మండల కేంద్రంలో ఒక కోటి రూపాయల నిధుల తో నిర్మించనున్న వెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఏటూరు నాగారం ప్రాంతం గతంలో చిన్న పల్లె టూరిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన ది ప్రస్తుత కాలంలో రెవెన్యూ డివిజన్ గా, 5 మండలాలకు కేంద్రంగా రెండు రాష్ట్రాలకు సరిహద్దుగా, ప్రధాన కేంద్రంగా నిలిచిందని, దీనిని దృష్టిలో ఉంచుకొని మండల కేంద్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. ఏటూరు నాగారం కేంద్రంగా ఉండటంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి అనేకమంది ప్రజలు తమ రోజువారి అవసరాల కోసం ఈ ప్రాంతానికి వస్తున్నారని ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని కూరగాయల మార్కెట్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.గతంలో ఏటూరు నాగారం ములుగు రెండు ప్రాంతాల మధ్య బస్సు డిపో విషయంలో సమస్య తలెత్తిందని ఈ విషయంపై సంబంధిత అధికారులతో రవాణా శాఖ మంత్రితో చర్చించి ఏటూర్ నాగారం ప్రాంతంలో బస్ డిపో ఏర్పాటు చేస్తున్నామని, ములుగు ప్రాంతంలో బస్ డిపో ఏర్పాటు చేయడం ద్వారా కేవలం బస్సులు ములుగు ప్రాంతానికి వచ్చి హన్మకొండకు తిరుగు ప్రయాణం అవుతాయని, ఏటూరు నాగారం లో బస్ డిపో నిర్మాణం చేయడం ద్వారా ప్రతి బస్సు ఏటూరు నాగారం రావడం ద్వారా చుట్టుపక్కల ఉన్న ఐదు మండలాలకు ఇక్కడి ప్రజలకు ఇతర రాష్ట్రాలకు వెళ్లే ప్రయాణికులకు అనుకూలంగా ఉంటుందని ఏడున్నర కోట్ల రూపాయలతో ఇక్కడ బస్ డిపో ఏర్పాటు కు శంకుస్థాపన చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఏటూరు నాగారం నుంచి గోదావరి నది వరకు రెండున్నర కోట్ల రూపాయలతో సీసీ రోడ్డు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అందరి సహకారంతో ఏటూరు నాగారం ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని, రానున్న రోజులలో మండల కేంద్రాన్ని మున్సి పాలిటీగా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏటూరునాగారంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా వెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని దానికి సంబంధించిన నిర్మాణ పనులకు ఈరోజు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ములుగు, ఏటూర్ నాగారం టౌన్ కేంద్రాలుగా ఉన్నాయని ఈ కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని దానిలో భాగంగానే ఏటూరు నాగారం లో వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం కోసం గత ఎనిమిది నెలల ప్రయత్నాలు చేసి చివరికి వెజ్ నాన్ వెజ్ మార్కెట్కు నేడు శంకుస్థాపన చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. రాబోయే రోజుల్లో పూర్తిస్థాయిలో గ్రౌండ్, స్విమ్మింగ్ పూల్ వంటి అభివృద్ధి పనులను చేపడతామని అన్నారు. స్థానిక మంత్రి ధనసరి అనసూయ సీతక్క చొరవతో సింగరేణి సంస్థ నుంచి ప్రత్యేక నిధులతో ఈ మార్కెట్ నిర్మాణం చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.